విలేఖరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)

పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు

ఎడిటర్ చల్లా శ్రీకాంత్



# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక


ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 31 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 15 బుధవారం మే 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00


GUNTUR | VOL-01 | ISSUE -31 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 15 WEDNESDAY MAY 2024 | PAGES : 8 | Rs :2-00


## ఢిల్లీ మద్యం కేసులో ఆప్‌ను నిందితుల జాబితాలో చేరుస్తాం: ఈడీ



దిల్లీ: దిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆమ్‌ఆద్మీపార్టీ పేరును నిందితుల జాబితాలో చేర్చనున్నట్లు దిల్లీ హైకోర్టుకు ఈడీ వెల్లడించింది.ఇదే జరిగితే.. ఈ దర్యాప్తు సంస్థ చరిత్రలో తొలిసారి ఓ జాతీయ పార్టీ పేరును నిందితులుగా ప్రస్తావించినట్లవుతుంది. ఆప్ నేత, దిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా బెయిల్ పిటిషన్‌పై జరిగిన విచారణలో భాగంగా.. ఈ కేసులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేస్తామని, అందులో పార్టీ పేరు ఉంటుందని ఈడీ తెలిపింది.మద్యం కుంభకోణంలో ప్రధాన లబ్ధిదారు ఆమ్‌ఆద్మీ పార్టీ అయినప్పుడు.. ఆ పేరును నిందితుల జాబితాలో ఎందుకు చేర్చలేదని గతేడాది అక్టోబర్‌లో సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఆ నేపథ్యంలో ఈడీ దీనిపై కసరత్తు ప్రారంభించింది. దిల్లీ లిక్కర్ స్కామ్‌లో వివిధ వ్యక్తుల నుంచి అందిన రూ.100 కోట్ల ముడుపులను ఆప్.. 2022 గోవా అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వినియోగించిందని ఈడీ ఆరోపించింది. తాజాగా సిసోదియా బెయిల్‌ను వ్యతిరేకిస్తూ.. అనుబంధ ఛార్జిషీట్ గురించి ప్రస్తావించింది.సార్వత్రిక ఎన్నికలు పతాక స్థాయికి చేరిన వేళ దిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు ఇటీవల సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఒక జాతీయ పార్టీ అధినేతగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వీలు కల్పిస్తూ జూన్ 1 వరకు బెయిల్ ఇచ్చింది. బయట ఉన్నన్ని రోజులు ముఖ్యమంత్రి కార్యాలయం/సచివాలయానికి వెళ్లరాదని, అధికారిక దస్త్రాలపై సంతకాలు చేయరాదని ధర్మాసనం షరతు విధించింది. అయితే, లెఫ్టినెంట్ గవర్నర్ అనుమతి పొందాల్సిన అత్యవసర దస్త్రాలపై సంతకం చేయడానికి మాత్రం మినహాయింపు ఉంటుందని స్పష్టంచేసింది. ఈ కేసులో జైలుకెళ్లిన ఆప్ నేత సంజయ్‌సింగ్‌కు బెయిల్ లభించగా.. సిసోదియాకు మాత్రం ఇంతవరకు ఊరట దక్కలేదు.

## వైకాపా విధ్వంసాలపై చర్యలు తీసుకోవాలి: డీజీపీని కోరిన చంద్రబాబు



అమరావతి: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, వారి ఆస్తులపై వైకాపా వరుస దాడులు, విధ్వంసాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు.మాచర్ల, చంద్రగిరి, తాడిపత్రి ఘటనలపై డీజీపీతో ఆయన మాట్లాడారు. పోలింగ్ తర్వాత ప్రణాళికాబద్ధంగా మాచర్లలో వైకాపా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దాడులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. మాచర్లలో వందలమంది ప్రైవేటు సైన్యంతో జరుపుతున్న దాడులను అరికట్టడానికి అదనపు బలగాలను పంపాలని కోరారు. అన్ని గ్రామాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటుచేయాలని, దాడులకు పాల్పడుతున్న వారిని అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనేక జిల్లాల్లో పోలింగ్ అనంతరం జరుగుతున్న దాడులను ప్రస్తావించి, శాంతిభద్రతల పరిరక్షణకు తక్షణం చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

**తిరుపతి, కారంపూడిలో ఉద్రిక్తత వాతావరణం**

మంగళవారం మధ్యాహ్నం చంద్రగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి పులివర్తి నానిపై వైకాపా శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. తిరుపతిలోని పద్మావతి మహిళా వర్సిటీలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలనకు వెళ్లి తిరిగి వస్తుండగా.. నానిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో నాని భద్రతా సిబ్బందికి గాయాలవ్వగా, కారు ధ్వంసమైంది. దాడిని నిరసిస్తూ తెదేపా నేతలు వర్సిటీ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. మరోవైపు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో వైకాపా మూకలు మరోసారి రెచ్చిపోయాయి. పోలింగ్ రోజు విధ్వంసం సృష్టించిన ఆ పార్టీ శ్రేణులు ఇవాళ కూడా దాడుల పరంపరను కొనసాగించాయి. మంగళవారం మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేటసన్నెగండ్ల గ్రామానికి వెళ్తూ మధ్యలో కారంపూడిలో ఆగారు. ఈక్రమంలో ఒక్కసారిగా తెదేపా కార్యాలయంపై దాడికి దిగారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి, సమీపంలో ఉన్న వాహనాలను ధ్వంసం చేశారు. రోడ్డు పక్కన తెదేపా నేత జానీబాషా వాహనానికి నిప్పు పెట్టారు. దాడులను ఆపేందుకు యత్నించిన కారంపూడి సీఐ నారాయణస్వామిపై కూడా దాడికి తెగబడ్డారు. పట్టణంలో తీవ్ర భయానక వాతావరణం సృష్టించారు.

## ఏపీలో 81 శాతం పోలింగ్ నమోదయ్యే అవకాశం




అమరావతి: రాష్ట్రంలోని కొన్ని చోట్ల రాత్రి 2 గంటల వరకూ పోలింగ్ కొనసాగినట్లు ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్‌కుమార్ మీనా వెల్లడించారు. సోమవారం రాత్రి 12 గంటల వరకు దాదాపు 78.25శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. 1.2శాతం పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి మొత్తం 79.4శాతం ఓటింగ్ నమోదయ్యే అవకాశం ఉందని చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం తర్వాత పూర్తి వివరాలు వస్తాయన్నారు. సుమారు 81 శాతం పోలింగ్ నమోదవ్వొచ్చని అంచనా వేస్తున్నామని తెలిపారు. 2019 ఎన్నికల్లో 79.2శాతం పోలింగ్ నమోదైందని గుర్తు చేసిన ఆయన.. 0.6శాతం పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి మొత్తం 79.8 శాతం నమోదైందని అన్నారు.మరోవైపు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పోటీ చేసిన కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో 86.87 శాతం పోలింగ్ నమోదైంది. పురుషులు 1,03,604 మంది, మహిళలు 1,01,762 మంది, ఇతరులు ముగ్గురు ఓట్లు వేశారు. మొత్తం 2,36,409 ఓట్లకు గానూ 2,05,369 ఓట్లు పోలయ్యాయి.

## 'ఆ మాటలు సరికాదు': ఐఎంఏ చీఫ్ వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం



దిల్లీ: ఓ ఇంటర్వ్యూలో భాగంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై మంగళవారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది.వాక్ స్వాతంత్ర్యాన్ని సమర్థించేవాళ్లలో అందరికంటే ముందుండేది తామేనని, అయితే కొన్నిసార్లు మాటల్లో నిగ్రహం పాటించాల్సిన ఆవశ్యకతను గుర్తుచేసింది.పతంజలి కేసు విచారణ సందర్భంగా ఇటీవల ధర్మాసనం... కొందరు వైద్యుల అనైతిక చర్యలను ప్రస్తావించింది. ఇతరుల తప్పులను వేలెత్తి చూపుతున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) తమ సభ్యుల ప్రవర్తనను సరిచేసుకోవాలని సూచించింది. అదేరోజు ఒక కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు ఆర్.వి.అశోకన్ మాట్లాడుతూ ధర్మాసనం వ్యాఖ్యలు దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈవిషయం సుప్రీంకోర్టు దృష్టికి రావడంతో ఇదివరకే అసంతృప్తిని వ్యక్తంచేసింది. దీనిపై నేడు జరిగిన విచారణలో జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం ఘాటుగా స్పందించింది."మేం మీ నుంచి బాధ్యతాయుతమైన ప్రవర్తనను ఆశించాం. కోర్టుపై మీ భావాలను మీడియా ముందు ఇలా పెట్టడం సరికాదు. మీరు అకస్మాత్తుగా ఇలా ప్రవర్తించడానికి గల కారణం ఏంటి..?" అని ధర్మాసనం ప్రశ్నించింది. దానికి అశోకన్ బేషరతుగా క్షమాపణలు చెప్పారు. అలాగే కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. "ఇందులో అంతా నలుపు, తెలుపురంగు ఉంది. మీరు నిజంగా క్షమాపణ చెప్పాలనుకుంటే.. దీనిలో ఎందుకు మార్పులు చేయలేదు..? ఆ ఇంటర్వ్యూ తర్వాత మిమ్మల్ని మీరు సరిచేసుకోవడానికి ఏం చేశారు..? ఎందుకు బహిరంగ క్షమాపణ చెప్పలేదు..?" అని ప్రశ్నించింది. "ఒక ఐఎంఏ అధ్యక్షుడిగా బాధ్యత కలిగిఉండాలి కానీ.. మీ ఇంటర్వ్యూలో మాకు అది కనిపించలేదు. మీ అవతలి పక్షం వ్యక్తులు అదేవిధంగా ప్రవర్తిస్తే మీరు ఏం చేసేవారు..? మీరు ఈ కోర్టుకు పరుగుపరుగున వచ్చేవారు" అంటూ ఆ అఫిడవిట్‌పై అసంతృప్తి వ్యక్తంచేసింది. అశోకన్ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది మాట్లాడుతూ.. ఆయన వ్యాఖ్యల్లో పొరపాటు దొర్లిందని, ఊరట కల్పించాలని అభ్యర్థించారు. అందుకు కోర్టు సమ్మతించలేదు. దీనిపై తదుపరి విచారణను జులై 9కి వాయిదా వేసింది.

**రామ్‌దేవ్ యోగాకు ఎంతో చేశారు కానీ..: సుప్రీంకోర్టు**

తప్పుడు ప్రకటనల కేసు విచారణలో భాగంగా.. పతంజలి సంస్థ సహ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా యోగాకు ఎంతో చేశారంటూ ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. "యోగాను ప్రాచుర్యంలోకి తీసుకురావడంలో ఆయన చేసింది చాలా మంచి విషయం. కానీ పతంజలి ఉత్పత్తులు అనేది వేరే అంశం. బాబా రామ్‌దేవ్ ప్రభావశీల వ్యక్తుల్లో ఒకరు. దానిని ఆయన సరైన మార్గంలో ఉపయోగించాలి" అని పేర్కొంది. వివాదానికి కారణమైన పతంజలి ఉత్పత్తుల నిల్వపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. అలాగే కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయించాలని బాబాతోపాటు ఆ సంస్థ ఎండీ బాలకృష్ణ చేసిన విజ్ఞప్తిని అంగీకరించింది.తప్పుదోవ పట్టించే పతంజలి ప్రకటనల కేసు లో ఐఎంఏ పిటిషనర్‌గా ఉంది. దీనికి సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో రామ్‌దేవ్, బాలకృష్ణ చెప్పిన క్షమాపణలను కోర్టు పలుమార్లు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఈ కేసు విచారణ జరుగుతోన్న సమయంలోనే ఐఎంఏ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టింది.

## ఓటమి భయంతోనే వైకాపా దాడి



అమరావతి: చంద్రగిరి తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై వైకాపా మూక దాడిని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థలో గెలుపు ఓటములు సహజమని..అపజయం తప్పదనే సంకేతాలతో వైకాపా తన ఫ్యాక్షన్ విష సంస్కృతికి తెరలేపిందని మండిపడ్డారు. "పద్మావతి మహిళ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలించేందుకు వచ్చిన పులివర్తి నానిపై వైకాపా మూక దాడి దిగ్భ్రాంతికి గురిచేసింది. నాని అన్నతో మాట్లాడాను. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించాను. పోలీసులు వైకాపా మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను" అని లోకేశ్ ఎక్స్(ట్విటర్‌లో)లో పోస్టు పెట్టారు.

## జగన్ విదేశీ పర్యటనపై సీబీఐ కోర్టు నిర్ణయం ఇదే..!




అమరావతి: ఏపీ సీఎం వైఎస్ జగన్ నిన్న మొన్నటివరకూ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ప్రచారం, వ్యూహాలతో బిజీబిజీగా గడిపారు. ఈ నేపథ్యంలో జగన్ కు ఆయన కుటుంబంతో గడిపేందుకు కూడా తీరిక లేకుండా పోయింది.ఇప్పుడు ఎన్నికల పోలింగ్ ముగిసిపోవడంతో ఇక కౌంటింగ్ వరకూ విశ్రాంతి లభించింది. దీంతో ఆయన కుటుం బంతో కలిసి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. అయితే అక్రమాస్తుల కేసులో బెయిల్ పై ఉన్న ఆయన విదేశీ టూర్ కు అనుమతిపై సీబీఐ కోర్టు ఇవాళ నిర్ణయం తీసుకుంది.అక్రమాస్తుల కేసులో గతంలో ఇచ్చిన బెయిల్ షరతుల్లో భాగంగా విదేశాలకు వెళ్లాలంటే కోర్టు అనుమతి తప్పనిసరి. దీంతో జగన్ ఎన్నికలకు ముందే హైదరాబాద్ సీబీఐ కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు..సీబీఐ అభిప్రాయం కోరింది. సీబీఐ మాత్రం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అక్రమాస్తుల కేసులో కీలక విచారణ జరుగుతున్న సమయంలో జగన్ విదేశాలకు వెళ్లిపోతే ఇబ్బంది అని అభ్యంతరం తెలిపింది. దీంతో సీబీఐ కోర్టు నిర్ణయం వాయిదా వేసింది.ఇవాళ హైదరాబాద్ సీబీఐ కోర్టు.. జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకూ విదేశాల్లో పర్యటించేందుకు ఆయనకు అనుమతి ఇచ్చింది. లండన్ తో పాటు యూరప్ దేశాల్లో కుటుంబ సభ్యులతో ఆయన పర్యటించబోతున్నారు. లండన్ లో ఉన్న కుమార్తె వద్దకు వెళ్లి అక్కడి నుంచి మిగతా దేశాలకు వెళ్లే అవకాశం ఉంది. అయితే ఎన్నికల కౌంటింగ్ కు మూడు రోజుల ముందు ఆయన రాష్ట్రానికి తిరిగి రానున్నారు.

## ఏపీలో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి క్లీన్ స్వీప్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత నెల రోజులుగా హోరాహోరీగా జరిగిన ఎన్నికల సమరం ముగిసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓటర్లు భారీగా పోలింగ్ లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఏపీలో 81 శాతం పోలింగ్ నమోదు అయిందంటే ఏపీలో ఓటర్ చైతన్యం ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇతర ప్రాంతాల్లో సెటిలైన వారు కూడా ఎన్నికల్లో ఓట్లు వేయడానికి ఏపీకి వచ్చి ఓటు వేసి మరీ వెళ్లారు.

**గెలుపు పైన ధీమాతో అన్ని పార్టీలు :** ఏపీలో భారీగా నమోదైన పోలింగ్ ఏ పార్టీకి లాభసాటిగా మారుతుంది అన్నది ఇప్పుడు ఏపీలో జరుగుతున్న చర్చ. అయితే ఏపీలో ఫ్యాన్ హవానే కొనసాగుతుందని కొందరు, కూటమి విజయం ఖరారైందని మరికొందరు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు గెలుపు పైన ధీమాతో ఉన్నారు.

**ఏపీలో ఎన్డీయే కూటమి క్లీన్ స్వీప్ చేస్తుందన్న పవన్ కళ్యాణ్**

ఇక ఇదే సమయంలో కూటమి పార్టీ అయిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈరోజు వారణాసిలో ప్రధాని నరేంద్ర మోడీ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన నేడు చంద్రబాబుతో కలిసి వారణాసి వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ నామినేషన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఆయన జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**మూడోసారి ప్రధాని మోడీనే**

ఎన్డీఏ భాగస్వామిగా తాము ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇప్పటికే రెండు సార్లు ప్రధానమంత్రిగా

### వారణాశిలో పవన్ కళ్యాణ్ కీలకవ్యాఖ్యలు



దేశాన్ని ముందుకు నడిపించిన మోడీ మళ్లీ మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. తాను వ్యక్తిగతంగా మోడీని ఎంతగానో అభిమానిస్తాను అని పేర్కొన్న పవన్, ఆయనంటే తనకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేశారు.

**మోడీతో బంధం కొనసాగుతుంది**

నరేంద్ర మోడీ తో తన అనుబంధం కొనసాగుతుందని, అది భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతుందని పవన్ కళ్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో కూడా తాము కూటమిగా నిలబడ్డామని, మళ్లీ ఇప్పుడు కూటమిగా ఎన్నికల బరిలోకి దిగామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఏపీలో కూటమి విజయం ఖరారు అయిందని, అందులో ఎలాంటి సందేహం లేదన్నారు పవన్ కళ్యాణ్.

# ఏపీ ఎన్నికలపై లగడపాటి సర్వే రిపోర్టు ఇదే!

అమరావతి : ఏపీ ఎన్నికలపై మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం లో ఓటు హక్కు వినియోగించుకొని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పోలింగ్ బూతులను సందర్శించారు మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్. ఈ సందర్భంగా లగడపాటి రాజగోపాల్ మాట్లాడుతూ. 2019 నుంచి సర్వేలు చెప్పడం మానేశాను ఇంతకుముందు రాజకీయాలు ఉన్నప్పుడు ప్రజల నాడీ తెలుసుకునేవాడిని అన్నారు. ఇప్పుడు రాజకీయాల్లో లేనురాజకీయాల్లోకి వచ్చే ఆలోచన ఇంక లేదని వివరించారు. ఎప్పుడు లేని విధంగా ఓటింగ్ బాగా జరుగుతుంది. మధ్యాహ్నం సమయం ఖాళీగా ఉంటుందని ఓటెయ్యడానికి వచ్చానన్నారు. కానీ ఏ పోలింగ్ బూత్ దగ్గర చూసిన బారులు తీరిన జనాలు ఉన్నారని వెల్లడించారు. ప్రజలందరూ ఉత్తేజంగా ఓట్లు వేయడానికి ముందుకు వచ్చారని పేర్కొన్నారు.

# ఈవీఎం లను పకడ్బందీగా భద్రపరచడం జరిగింది




రాయల్ జర్నలిజం రాయచోటి ) మే 14 : స్ట్రాంగ్ రూములలో పోల్డ్ ఈవీఎంలను పకడ్బందీగా భద్రపరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, ఎన్నికల అబ్జర్వర్ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లాలోని పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చిన ఈవీఎంలను శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల లోని స్ట్రాంగ్ రూములలో పగడ్బందీగా భద్రపరిచి సీల్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని పార్లమెంటు మరియు అసెంబ్లీకి సంబంధించి నియోజకవర్గాల వారీగా రాజంపేట, కోడూరు, రాయచోటి, తంబళ్లపల్లి, పీలేరు, మదనపల్లి, 6 నియోజకవర్గాలకు సంబంధించిన పోల్డ్ ఈవీఎంలను శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూమ్ కు తరలించి సీల్ వేయడం జరిగిందన్నారు. జూన్ 4వ తేదీ కౌంటింగ్ సందర్భంగా అదే రోజు ఉదయం అబ్జర్వర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో సీల్ తొలగించి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందన్నారు. అంతవరకు స్ట్రాంగ్ రూముల దగ్గర అత్యంత పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఆర్డీవోలు, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసినందుకు తాగునీరు ఇవ్వలేదు

రాయల్ జర్నలిజం( లక్కిరెడ్డిపల్లి ) మే 14 : గ్రామంలో బి ఎర్రగుడి బి ఏ నాగిరెడ్డిపల్లి లో నివసించే ప్రజలు గత పది సంవత్సరాలుగా గోపాయ గుండు వెళ్లే దారిలో కంకర మిషన్ ఎదురుగా ఉన్న బోరు నుండి మంచినీరు తెచ్చుకుంటున్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసినందుకు బోర్ నుండి నీటిని తీసుకు వెళ్లేందుకు రావద్దని అనడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి గ్రామ ప్రజలు సమస్య గురించి తెలియజేయడమైనది.

# పంగులూరులో పోలింగ్ ప్రశాంతత



రాయల్ జర్నలిజం(జే పంగులూరు) మే 14 : మండలంలోని పోలింగ్ ప్రశాంతంగా జరిగింది చిన్న చిన్నసంఘటనలు మినహా ఇలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని అధికారులు తెలిపారు మొత్తం49 పోలింగ్ కేంద్రాల్లో 39. %ూ%20 మంది ఓటర్లు ఉండగా సాయంత్రం 6 గంటలకు 85 శాతం ఓట్లు పోలైనట్టు తెలిపారు ఉదయం 6 గంటలకి ప్రారంభం కాగా పంగులూరులోని 225 . 226 .కేంద్రాల్లోని ఆరికట్ల వారి పాలెం లో ఒక పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలు మురాయించి 50 నిమిషాలు పనిచేయలేదు కొప్పెరపాడు జాగలముడువారిపాలెం. ముప్పవరం. ప%శీ%గులూరు కొండముజులూరు. గ్రామాల్లో రెండు పార్టీల మధ్య చిన్న చిన్న వివాదాలు జరిగి కొద్దిపాటి తోపులాటలు జరిగాయి పోలీసులు జోక్యంతో వివాదం సద్దుమణిగిందిఅని తెలిపారు.

# గెలుపోటములను శాసించేది వారు మాత్రమే..?



అమరావతి : మే 13 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలు జరిగిన విషయం మన అందరికీ తెలిసిందే . ఇక దేశం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో నాలుగవ విడత సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నిన్నటి ఎన్నికలు జరిగాయి .ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో రాష్ట్రం విడిపోయిన తర్వాత 2014 వ సంవత్సరం జరిగిన ఎన్నికలలో టీ డీ పీ పార్టీ అత్యంత మెజారిటీ సీట్ లను దక్కించుకొని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది . ఇక ఆ తర్వాత 2019 వ సంవత్సరం జరిగిన ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన వైసీపీపార్టీ అధికారంలోకి వచ్చింది. ఇకపోతే రాష్ట్రం విడిపోయిన తర్వాత జరిగిన రెండు ఎన్నికలలో కూడా అభ్యర్థులకు విజయాలను డిసైడ్ చేయడంలో కీలక పాత్ర పోషించింది మహిళలు. ఎందుకు అంటే మొదటి నుండి మహిళా శక్తి పెద్దది అని చెబుతూనే వస్తున్నాం. ఓట్లు వేయడానికి మగవాళ్ళ కంటే కూడా ఆడవాళ్లు ఎక్కువ ఉత్సాహాన్ని చూపిస్తూ వస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పురుష ఓటర్ల సంఖ్య 2,03,39,851 గా ఉంటే ... మహిళా ఓటర్ల సంఖ్య 2,10,58,615 గా ఉంది. ఇలా ఓట్ల సంఖ్య పరంగా చూసుకున్నట్లు అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఉన్నారు. ఇక పోల్ అయిన పర్సంటేజ్ ప్రకారం చూసుకున్న పురుషుల కంటే మహిళల శాతం అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇలా ఏ రకంగా చూసినా కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెక్స్ట్ సీఎం ఎవరు అనేదాన్ని క్లియర్ గా మహిళలే నిర్ణయించే అవకాశం కనిపిస్తుంది. మరి మహిళలు ఎవరి సైడ్ నిలబడ్డారు..? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెక్స్ట్ వచ్చే ప్రభుత్వం ఏది అనేది తెలియాలి అంటే రిజల్ట్ డే వరకు వేచి చూడాల్సిందే.

# మాల్దీవులకు భారత్ మళ్లీ సాయం

మాలె: మాల్దీవులకు మళ్లీ భారత్ సాయం చేసింది. రూ. 417.45 కోట్ల రుణాన్ని తీర్చేందుకు మరో ఏడాది పొడిగింపు ఇచ్చింది. వడ్డీలేకుండా ఈ మొత్తాన్ని ఆ దేశం వినియోగించుకోవచ్చు. ఈ మేరకు మాల్దీవులు చేసిన విజ్ఞప్తికి భారత్ సానుకూలంగా స్పందించింది. వాస్తవానికి ఈ ద్వీపదేశంతో భారత్ సంబంధాలు ఇటీవల కాలంలో క్షీణించాయి. చైనా అనుకూలంగా వ్యవహరించే ముయిజ్జు మాల్దీవుల అధ్యక్షుడిగా అధికారం చేపట్టిన నాటి నుంచి ఇరు దేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి. ముయిజ్జు ఒత్తిడి చేయడంతో ఆ దేశంలోని సైనిక బృందాన్ని భారత్ ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. అయినా ఆ దేశానికి మోదీ ప్రభుత్వం అండగా నిలుస్తూనే ఉంది. గతంలో కరోనా, ఇతర సంక్షోభ సమయాల్లోనూ ఉదారంగా సాయం చేసింది. భారత్



అందించిన ఆర్థిక సాయంపై మాల్దీవుల విదేశాంగశాఖ మంత్రి మూసా జమీర్ స్పందించారు. భారత విదేశీవ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నార్వేకు ఆంధ్రా అమ్మోనియా..!



అమరావతి : మన దేశానికి అవసరమైన ఖనిజాలు, ఇంధనాలను మనం దిగుమతి చేసుకుంటున్నట్లుగానే.. మన అపారంగా ఉన్న ఖనిజాలను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. ఈ క్రమంలో కాకినాడలో హైదరాబాద్‌కు చెందిన గ్రీన్‌కో సంస్థ తయారు చేస్తున్న పునరుత్పాదక అమో?్మనియాను కొనుగోలు చేసేందుకు ప్రపంచంలోని అతిపెద్ద అమ్మోనియా పంపిణీదారుగా ఉన్న నార్వేకు చెందిన యారా క్లీన్ అమ్మోనియా సంస్థ ముందుకు వచ్చింది. ఈమేరకు పరస్పరం ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం మేరకు గ్రీన్‌కో సంస్థ ఉత్పత్తి చేసే పునరుత్పాదక అమ్మోనియాలో 50 శాతం యారీ క్లీన్ అమ్మోనియా సంస్థక సరఫరా చేస్తుంది.

**కాకినాడలో తయారీ..**

గ్రీన్‌కో సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో అమ్మోనియా ఉత్పత్తి చేస్తోంది. ఈప్లాంట్ ప్రారంభం నుంచి కంపెనీ పునరుత్పాదక అమ్మోనియాను తయారు చేస్తోంది. దానికి సంబంధించిన పూర్తి కార్యకలాపాలు ఏఎం గ్రీన్ విభాగం పర్యవేక్షిస్తుంది. ఈమేరకు టర్మ్ షీట్స్‌పై ఏఎం గ్రీన్ సంస్థ సంతకం చేసింది. ఈ ఒప్పందంతో ఏఎంగ్రీన్ ఫేజ్ 1 కేంద్రం ఉత్పత్తి చేస్తున్న పునరుత్పాదక అమ్మోనియా 50 శాతం యారా క్లీన్‌కే సరఫరా చేయాల్సి ఉంటుంది.

**పలు సంస్థలకు పరఫరా..**

గ్రీన్‌కో సంస్థ తయారు చేస్తున్త్న పునరుత్పాదక అమ్మోనియాను యారా క్లీన్ సంస్థకు సరఫరా చేయగా, ఆ సంస్థ దీనిని ఎరువుల తయారీ కంపెనీలు, షిప్పింగ్, పవర్ ఇండస్ట్రీలకు, ఇతర పరిశ్రమలకు సరఫరా చేస్తుందని ఏఎం గ్రీన్ ప్రెసిడెంట్ మహేశ్ కొల్లి తెలిపారు. ఇందులో గ్రీన్‌కో భాగస్వామి కావడం సంతోషంగా ఉందని తెలిపారు. యారా క్లీన్ అమ్మోనియా సీఈవో హన్స్ ఓలావ్ రేన్ మాట్లాడుతూ ఏఎంగ్రీన్ కాకినాడ ప్రాజెక్టులో తయారుచేస్తున్న పునరుత్పాదక అమ్మోనియాతో కంపెనీ పోర్ట్‌ఫోలియో విస్తరిస్తోందని తెలిపారు. ఎరువుల ఉత్పత్తి, హైడ్రోజన్ ఎనర్జీలో ఉద్గారాలను తగ్గించడం, షిప్పింగ్ ఇంధనం, పవర్ పరిశ్రమల్లో హానికర ఉద్గారాలను తగ్గించేందుకు ఈ అమ్మోనియా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# చార్‌ధామ్ యాత్ర మార్గంలో భారీ ట్రాఫిక్ జామ్.. చిక్కుకున్న 900 వాహనాలు

అమరావతి : గేట్ వ్యవస్థ కారణంగా యమునోత్రి మార్గంలో ఏర్పాట్లు తిరిగి గాడిలో పడినట్లు కనిపిస్తున్నా గంగోత్రి మార్గంలో ఏర్పాట్లు మాత్రం దెబ్బతిన్నాయి. సామర్థ్యానికి మించి ప్రయాణికులు రావడంతో ట్రాఫిక్ వ్యవస్థ అధ్వానంగా మారింది. గంగోత్రి యాత్ర మార్గంలో గంగ్నాని, గంగోత్రి మధ్య సుమారు 60 కిలోమీటర్ల దూరంలో రోజంతా సుమారు 900 ప్యాసింజర్ వాహనాలు ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నాయి. ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు గంగ్నాని నుంచి హర్షిల్ వరకు ట్రాఫిక్ పాకింది. ప్రయాణికులు తేలిగ్గా ఉన్నారు. పరిస్థితి విషమించడంతో పోలీసులు మధ్యాహ్నం ఉత్తరకాశీ, భట్వాడి, శివ గుఫా, నాగున్ బారియర్ వద్ద వాహనాలను నిలిపివేసి గంగోత్రి వైపు వెళ్లే వాహనాల ఒత్తిడిని తగ్గించారు. ట్రాఫిక్‌లో చిక్కుకున్న చాలా మంది భక్తులు ఉత్తరకాశీ నుండి దర్శనం లేకుండా తిరిగి వచ్చారు. గత ఆదివారం యమునోత్రి యాత్ర మార్గంలో జామ్ కారణంగా, వందలాది మంది యాత్రికులు తమ మార్గాన్ని మార్చుకుని గంగోత్రి ధామ్ వైపు వెళ్లారు. దామ్లా నుండి, ప్రయాణికులు బెర్నిగడ్, రాడి టాప్ బైపాస్ మీదుగా గంగోత్రికి చేరుకోవడం ప్రారంభించారు. సామర్థ్యం కంటే ఎక్కువ మంది యాత్రికులు గంగోత్రికి చేరుకోవడంతో, గంగా లోయలో పరిస్థితి ఆదివారం రాత్రి నుండి క్షీణించడం ప్రారంభించింది. సోమవారం తెల్లవారుజామున ఉత్తరకాశీ, భట్వాడి తదితర ప్రాంతాల నుంచి కూడా ప్రయాణికులు గంగోత్రి ధామ్ వైపు రాకపోకలు సాగించడంతో గంగోత్రి హైవేపై గంగాని నుంచి హర్షిత్ వరకు దాదాపు 60 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఒకవైపు నుంచి గంగోత్రికి వెళ్లే వాహనాలు, మరోవైపు నుంచి తిరిగే వాహనాలు ఇరుకైన రోడ్లలో చిక్కుకోవడం మొదలైంది. సోమవారం గంగోత్రికి వెళ్లే వాహనాలు గంగాని వద్ద ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నాయి. అదే సమయంలో గంగోత్రి నుంచి తిరిగి వస్తున్న వాహనాలు ధరాలీ నుంచి హర్షిత్, ఝూలా బ్యాండ్, సుక్కి టాప్ వరకు రహదారిని దిగ్బంధించారు. రోజంతా ఇదే పరిస్థితి కొనసాగింది. చాలా మంది ప్రయాణికులు 24 గంటల పాటు జామ్‌లో చిక్కుకున్నారు. గంగోత్రి ధామ్‌లో పార్కింగ్ నిండిపోవడంతో పాటు ప్రయాణికుల రద్దీ పెరగడంతో సోమవారం మధ్యాహ్నం గంగోత్రి ధామ్‌కు వెళ్లే ప్రయాణికులందరినీ నేతాలా



దాటి వెళ్లనీయడం లేదని పోలీసు సూపరింటెండెంట్ అర్పణ్ యదువంశీ తెలిపారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా నగున్ బారియర్, శివగుఫా బ్రహ్మఖాల్, ఉత్తరకాశీ, నెటాలా, హీనా తదితర ప్రాంతాల్లో నిలిపివేశారు. గంగ్నాని నుంచి గంగోత్రి వరకు వాహనాల ఒత్తిడి తగ్గకపోతే ప్రయాణికులను ముందుకు వెళ్లనివ్వరు. యమునోత్రి, గంగోత్రి ధామ్‌లకు వచ్చే యాత్రికులకు సహాయం చేసేందుకు హెల్ప్‌లైన్ నంబర్‌ను జారీ చేసినట్లు ఉత్తరకాశీ డీఎం డాక్టర్ మెహర్బన్ సింగ్ బిష్త్ తెలిపారు. ప్రయాణీకులు ఉత్తరకాశీ కంట్రోల్ రూమ్ నంబర్ 337269, పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 9411112976కు కాల్ చేయవచ్చు. సోమవారం ఝూల, సుక్కి చుట్టుపక్కల ఓ వాహనం పట్టీ విరిగిపోయింది. దీంతో వాహనం రోడ్డుపై నిలిచిపోయింది. దీంతో ట్రాఫిక్ జామ్ మరింత పెరిగింది. గంగోత్రి నుంచి తిరిగి వస్తున్న ప్రయాణికులు కూడా దారిలో ఇరుక్కుపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో కింది నుంచి గంగోత్రికి వెళ్లే ప్రయాణికులను సైతం నిలుపుదల చేయాల్సి వచ్చింది. గంగోత్రి యాత్ర మార్గంలో, గంగాని, గంగోత్రి మధ్య సుమారు 60 కిలోమీటర్ల దూరంలో రోజంతా సుమారు 900 ప్యాసింజర్ వాహనాలు ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకున్నాయి. అయితే, సాయంత్రం వరకు పోలీసు-పరిపాలన బృందం వాహనాలపై ఒత్తిడిని చాలా వరకు తగ్గించింది. గేట్ సిస్టమ్, వన్ వే సిస్టమ్ ద్వారా వాహనాలను క్రమంగా విడుదల చేస్తున్నారు.

# జగన్ పై కసితో పోలింగ్‌కు భారీగా తరలివచ్చిన ప్రజలు



రాయల్ జర్నలిజం( పర్చూరు ) మే 14 : రాష్ట్రంలో వైసిపి పాలనలో దౌర్జన్యాలు దోపిడీ, అరాచకం, అన్యాయం, అక్రమాలతో విసిగి వేసారిన ప్రజలు జగన్ పై కసితో పోలింగ్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారని ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో చెందిన పలు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆయా మండలాలకు సంబంధించి పోలింగ్ తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు కూటమికి పట్టం కట్టాలని నిర్ణయించారన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తమ తమ గ్రామాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. రాష్ట్ర బాగు కోసం భావితరాల భవిష్యత్తు కోసం ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం అభినందనీయం అన్నారు..ఓటమి భయంతో అధికార వైసిపి కుట్రలకు పాల్పడి దాడులు చేసిందన్నారు. అత్యధిక మెజారిటీతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా నూతన ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అపార అనుభవం,విజనరీ కలిగిన తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్ర పునర్నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాపాలన సాగిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభంజనం కొనసాగుతుందన్నారు. ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు అంతిమ తీర్పు కూటమికే ఇచ్చారన్నారు. అభివృద్ధి ప్రజా సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నాయకులంతా ఐక్యంగా కష్టపడి పనిచేశారని వారికి అభినందనలు తెలిపారు. రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానన్నారు.

# ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ యంత్రాంగం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 14 : బాపట్ల జిల్లాలో చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ ముగిసిందని, ఈవీఎం బాక్స్ లను, ఎన్నికల సామగ్రిని, పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులను సాయుధ బలగాల ఎస్కార్ట్ తో బాపట్ల పట్టణంలోని బి.ఇ.సి కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ వద్దకు చేర్చడం జరిగిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, మాజీ ఆర్మీ ఉద్యోగులు, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, కేంద్ర సాయుధ బలగాలు, తమిళనాడు పోలీసులు అందరూ సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ నిష్పక్షపాతంగా, నిబద్ధతతో విధులు నిర్వహించడం వలన జిల్లాలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్న ప్రదేశాలకు 5 నిమిషాల వ్యవధిలో పోలీస్ బలగాలు చేరుకుని శాంతిభద్రతలను పరిరక్షించడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బంది వేగంగా స్పందించడానికి, సమర్థవంతంగా శాంతి భద్రతలను పరిరక్షించడానికి "సమర్థ" మొబైల్ యాప్ ఎంతగానో దోహదపడిందన్నారు. జిల్లాలో కొన్ని ప్రదేశాలలో వివాదాలు, ఘర్షణలు చోటుచేసుకున్నాయని, ఆ ప్రదేశాలలో పికేట్స్ ఏర్పాటు చెయ్యడం చెయ్యడం జరిగిందన్నారు. గొడవలకు కారణమైన వారిపై, ఘర్షణలో పాల్గొన్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.

# ఈవీఎం యంత్రాలు స్ట్రాంగ్ రూములకు తరలింపు



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 14 : సాధారణ ఎన్నికలు-2024 పోలింగ్ ముగియడంతో ఈవీఎం యంత్రాలను అధికారులు స్ట్రాంగ్ రూములకు తరలించారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని రిసెప్షన్ సెంటర్ కు ఈవీఎం యంత్రాలు సోమవారం రాత్రికి వచ్చాయి. పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్, ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజాన్ సింగ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో వాటిని పరిశీలించి స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన అనంతరం మంగళవారం వాటికి సీల్ వేశారు. ఓట్ల లెక్కింపు వరకు పటిష్ట భద్రత కల్పిస్తామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆరు నియోజకవర్గాల ఆర్వోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కశ్మీర్ లోక్‌సభ ఎన్నికల బరి నుంచి బీజేపీ ఔట్



న్యూఢిల్లీ : గత మూడు దశాబ్దాల్లో తొలిసారిగా కశ్మీర్ లోక్‌సభ ఎన్నికల బరి నుంచి బీజేపీ తప్పుకుంది. కశ్మీర్‌లోని మూడు లోక్‌సభ స్థానాలు ఉండగా..ఈసారి ఆయా చోట్ల పోటీ చేయకూడదని పార్టీ హైకమాండ్ సంచలన నిర్ణయం తీసుకుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఈ మూడు స్థానాల్లోనూ బీజేపీ పోటీ చేసినప్పటికీ ఓటమే ఎదురైంది. కశ్మీరీలకు భారీగా ఉద్యోగాల కల్పన, టూరిజం వికాసంపై ప్రధాని మోడీ హామీలు ఇచ్చినప్పటికీ 2019 పోల్స్‌లో అక్కడి ఓటర్లు స్థానిక పార్టీలకే పట్టం కట్టాయి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ లో బీజేపీ గ్రాఫ్ బాగా డౌన్ అయింది. బీజేపీ క్యాడర్ కొంతమేర ఇతర పార్టీలలోకి వలసపోయింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో కశ్మీర్ పోల్స్‌కు దూరంగా ఉండటమే మంచిదని బీజేపీ హైకమాండ్ డిసైడ్ చేసింది. నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ సహా పలు ప్రాంతీయ పార్టీలు కశ్మీర్‌లోని మూడు లోక్‌సభ స్థానాలలో పోటీ చేస్తున్నాయి. కశ్మీర్‌లో బీజేపీ అభ్యర్థులను నిలబెట్టనప్పటికీ.. తమ మద్దతు ఉండేవారినే విజయం వరిస్తుందని బీజేపీ కశ్మీర్ చీఫ్ రవీందర్ రైనా ఇటీవల వ్యాఖ్యానించడం గమనార్హం.

# ఆంధ్రప్రదేశ్ లో పోలింగ్ శాతం పెరిగింది: ఏపీ సీఈఓ



అమరావతి : ఓటర్ల నమోదు ముందుగా చేపట్టడంతో పెద్ద సంఖ్యలో పోలింగ్ నమోదు అయిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సమస్యలు వచ్చిన ఈవీఎంలను వెంటనే మార్చేశామని చెప్పుకొచ్చారు. పల్నాడులో 12 చోట్ల ఘర్షణలు జరగడంతో పాటు ఒక చోట ఈవీఎంను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. అలాగే, ఈవీఎంలోని చిప్‌లో డేటా భద్రంగా ఉంటుంది.. ఈవీఎంలను మార్చి మళ్లీ పోలింగ్ కొనసాగించాం.. కొన్ని చోట్ల అర్ధరాత్రి వరకు పోలింగ్ కొనసాగిందన్నారు. అన్నమయ్య జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే ఒకటి జరిగింది.. అక్కడ ఈవీఎం మిషన్లు మార్చి పోలింగ్ ను తిరిగి ప్రారంభించామన్నారు. పల్నాడు, అనంతపురం, తెనాలిలో కొందరిని గృహ నిర్బంధం చేశారని ఏపీ సీఈవో ఎంకే మీనా వెల్లడించారు.అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 11 చోట్ల ఈవీఎంలను పగలగొట్టారని ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ఎంకే మీనా పేర్కొన్నారు. ఎక్కడా కూడా రీ పోలింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదన్నారు. కొన్ని ఘర్షణలు జరిగినా వాటిని వెంటనే కట్టడి చేశాం.. ఇప్పటి వరకు 75.92 శాతం పోలింగ్ నమోదు అయింది. అలాగే, ఈవీఎంలను ఉంచి స్ట్రాంగ్ రూమ్‌ల దగ్గర పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామని ఎంకే మీనా తెలిపారు. అయితే, ఇంకా కొన్ని పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఓటింగ్ పర్సెంటేజ్ రావాల్సి ఉంది.. ఆ తర్వాత పోలింగ్ శాతం ఎంత అన్న దానిపై పూర్తి క్లారిటీ వస్తుందన్నారు.

# ఐరాస వాహనంపై దాడి.. గాజాలో భారతీయుడి మృతి



ఐరాస: ఐక్యరాజ్య సమితితో కలిసి గాజాలో సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఓ భారతీయుడు మరణించారు. రఫాలో ఆయన ప్రయాణిస్తున్న వాహనంపై దాడి జరిగింది.దీంతో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ఐరాసలో పనిచేస్తున్న అంతర్జాతీయ సిబ్బందిలో సంభవించిన తొలి మరణం ఇదే.చనిపోయిన భారతీయుడు ఐరాసలోని భద్రత, రక్షణ విభాగంలో పనిచేస్తున్నారు. ఆయన వివరాలను మాత్రం వెల్లడించలేదు. కానీ, గతంలో భారత సైన్యంలో పనిచేసినట్లు పీటీఐకి విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. రఫాలోని యురోపియన్ హాస్పిటల్‌కు వెళ్తుండగా.. వాహనంపై దాడి జరిగింది. ఈ ఘటనలో మరో డీఎస్ఎస్ సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటనపై ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు. సామాన్యులతో పాటు మానవతా సాయం అందజేస్తున్న సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో వెంటనే కాల్పుల విరమణ ఒప్పందానికి రావాలని పిలుపునిచ్చారు. బందీలను విడిచిపెట్టాలని హమాస్‌ను కోరారు.

# ముందుగానే 'నైరుతి' జల్లు



విశాఖపట్నం: ఉక్కపోత, వడగాలులతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు వాతావరణశాఖ చల్లని కబురు చెప్పింది.ఈసారి కాస్త ముందుగానే నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నాయని సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈనెల 19 కల్లా దక్షిణ అండమాన్ సముద్రం, దాన్ని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతం, నికోబార్ దీవుల్లోకి ప్రవేశిస్తాయని తెలిపింది.ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు: దక్షిణ కర్ణాటక నుంచి వాయవ్య మధ్యప్రదేశ్ వరకు విస్తరించి ఉన్న ద్రోణి ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణశాఖ తెలిపింది. మంగళవారం వడగాలుల ప్రభావం ఉండదని, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షం పడొచ్చని అంచనా వేస్తోంది. ప్రకాశం, అల్లూరి సీతారామరాజు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీసత్యసాయి, బాపట్ల, అనకాపల్లి, విశాఖపట్నం, కాకినాడ, నంద్యాల, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో సోమవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా ప్రకాశం జిల్లా బల్లిపల్లిలో 79 మి.మీ. వర్షపాతం నమోదైంది. వర్షాల ప్రభావంతో ప్రజలకు వడగాలుల నుంచి ఉపశమనం లభించింది. సోమవారం ఏలూరు జిల్లా జీలుగుమిల్లిలో 41.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

# అధికారుల తీరుపై మండిపడ్డ మాధవీలత

కేశవగిరి, మాదన్నపేట: చాంద్రాయణగుట్టలోని సెంట్ ఆన్స్ గ్రామర్ హైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌లను భాజపా అభ్యర్థి కొంపెల్ల మాధవీలత సందర్శించారు.ఓ బూత్‌లో ఈవీఎంలు వరుస క్రమంలో లేవని అభ్యంతరం చెప్పి వాటిని సక్రమంగా మార్పించారు. మరో బూత్‌లో బురఖా ధరించిన మహిళలు ఓటు వేసేందుకు రాగా బూత్‌లోని పోలింగ్ సిబ్బంది గుర్తింపు కార్డులోని ఫొటోతో ఓటరు ముఖాన్ని పోల్చకపోవడం, బురఖా తీయకుండానే ఓటు వేయడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. సిబ్బంది మజ్లిస్‌తో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. చాంద్రాయణగుట్ట ఇన్‌స్పెక్టర్ కె.గురునాథ్‌ను ఈ విషయమై ఆమె ప్రశ్నించగా భద్రత కల్పించడం వరకే తమ బాధ్యత అని, పోలింగ్ బూత్ లోపల అధికారుల విధుల్లో జోక్యం చేసుకునే హక్కు తమకు లేదని సీఐ స్పష్టం చేశారు. పోలింగ్ అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూ, నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని ఆమె ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. తరువాత న్యూఇందిరానగర్‌లోని ఉరూజ్ ఇండియన్ పాఠశాలలో పోలింగ్ కేంద్రానికి ఆమె వెళ్లగా మజ్లిస్ నేతలు, కార్యకర్తలు మజ్లిస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

**రియాసత్‌నగర్‌లో రిగ్గింగ్ జరిగిందంటూ భాజపా ఫిర్యాదు**



చాంద్రాయణగుట్ట నియోజకవర్గం రియాసత్‌నగర్ 40వ పోలింగ్ కేంద్రంలో రిగ్గింగ్ జరిగిందంటూ మాధవీలత సంతోష్ నగర్ ఠాణాలో సోమవారం ఫిర్యాదు చేశారు. తనకు అందిన సమాచారంతో పోలింగ్ కేంద్రానికి వెళ్లానని.. అక్కడ గేట్లు మూసేసి కొంతమంది లోపల ఉన్నారని, పోలీసులు, అధికారులు లేకపోవడంతో చిత్రాలు, వీడియో తీసినట్లు వెల్లడించారు. భాజపా, ఎంఐఎం కార్యకర్తలతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దక్షిణ తూర్పు మండలం డీసీపీ జానకీ ధరావత్ పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

# టీడీపీ ప్లాన్ వర్కౌట్ అయిందా?



అమరావతి : రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల ఘట్టం ముగిసింది. ఏపీలో 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ నియోజకవర్గాలకు సోమవారం నాడు పోలింగ్ ప్రక్రియ పూర్తయింది.అదే సమయంలో తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జూన్ 4వ తేదీన ఫలితాలు వెల్లడవుతాయి.ఏపీలో కొన్ని చోట్ల అర్ధరాత్రి వరకూ పోలింగ్ కొనసాగింది. మొత్తంగా 76.50 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ సమయంలో కొన్ని ప్రాంతాల్లో హింసాత్మక పరిస్థితులు తలెత్తిన విషయం తెలిసిందే. పల్నాడు జిల్లా నరసరావుపేట, మాచర్లల్లో వైఎస్ఆర్సీపీ అభ్యర్థులపై టీడీపీ నాయకులు దాడులకు పాల్పడ్డారు. వారి వాహనాలను ధ్వంసం చేశారు.ఈ ఉద్రిక్త పరిస్థితులు, పోలింగ్ ప్రక్రియపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్పందించింది. మళ్లీ ఓడిపోతున్నామనే అక్కసుతోనే టీడీపీ దాడులకు పాల్పడిందని ఆరోపించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో అయిదు సంవత్సరాల పాటు సాగిన తమ పార్టీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత లేకపోవడం టీడీపీని ఆందోళనకు గురి చేసిందని పేర్కొంది.వైఎస్ జగన్ పేద వర్గాల కోసం అహర్నిశలు కృషి చేశారని, ప్రభుత్వ సానుకూలత ఓటు రూపంలో పడిందని పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాము ఎవరికి ఓటు వేయాలనే విషయంపై ఓటర్లు ముందుగానే ఓ స్పష్టతకు వచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వంపై సానుకూలంగా ఉండటం వల్లే ఎప్పుడూ లేని విధంగా ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారని చెప్పారు. రాత్రి వరకూ పోలింగ్ బూత్‌ల దగ్గర క్యూలైన్‌లో ఉన్నారని గుర్తు చేశారు.చిత్తూరు జిల్లా పుంగనూరులో కత్తిపోట్లతో టీడీపీ నేతలు పోలింగ్ రోజును ప్రారంభించారని సజ్జల విమర్శించారు. టీడీపీ కార్యకర్తలు, గూండాలు రెచ్చిపోయి దాడులు చేశారని ఆరోపించారు. అద్దంకి, పీలేరు, సత్తెనపల్లిలో హింసాకాండకు పాల్పడ్డారని,. టీడీపీ మూకలు రిగ్గింగ్‌కు దిగారని ధ్వజమెత్తారు.తమ ఓటమి ఖాయమైందనే కారణంతో ఈవీఎంలు ధ్వంసం చేశారని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. టీడీపీ నాయకులు ఎంతగా రెచ్చగొట్టినప్పటికీ తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించారని వ్యాఖ్యానించారు. టీడీపీ అరాచకాలపై ఈసీకి ఫిర్యాదు చేశామని అన్నారు.

# కాంగ్రెస్ ఎన్ని సీట్లు గెలుస్తుందంటే..!



న్యూఢిల్లీ : లోక్ సభ ఎన్నికల్లో 14 సీట్లు వస్తాయని కాంగ్రెస్ నేతలు చెబుతూ వచ్చారు. అయితే సోమవారం పోలింగ్ ముగిసిన తర్వాత వారు గెలవబోయే సీట్లపై అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది.కార్యకర్తల నుంచి మంత్రుల వరకు తమ పార్టీ ఎన్ని సీట్లు గెలుస్తుందో అంచనా వేస్తున్నారు. మెజారిటీ కాంగ్రెస్ నాయకులు తెలంగాణలో 9 నుంచి 10 సీట్లు కచ్చితంగా గెలుస్తామని చెబుతున్నారు. మరో రెండు చోట్ల స్వల్ప మెజారిటీ గెలిచే అవకాశం ఉందని అనాలసిస్ చేస్తున్నారు.ముఖ్యంగా దక్షిణ తెలంగాణలోని అన్ని స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోలిస్తే ఈసారి ఎక్కువగా పోలింగ్ శాతం నమోదయిందని.. అది తమకే కలిసొస్తుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులు, పార్లమెంట్ ఇన్ ఛార్జీలు, కో ఆర్డినేటర్లు, మంత్రులు ఓటింగ సరళిని నిశితంగా పరిశీలించారు. అటు బీజేపీ కూడా గతం కంటే మెరుగు పడినట్లు కాంగ్రెస్ నేతలు అంచనా వేస్తున్నారు.అర్బన్ ప్రాంతాల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు ఉంటుందని చెబుతున్నారు. అటు రాజకీయ విశ్లేషకులు కూడా ఈసారి బీజేపీకి సీట్లు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అంచనా వేశారు. అయితే బీఆర్ఎస్ ఎన్ని సీట్లు గెలుస్తాయో మాత్రం అంచనా వేయకలేకపోతున్నారు. తెలంగాణలో 64 శాతం కంటే పైగా పోలింగ్ శాతం నమోదు అయింది. అదిలాబాద్ లోక్ సభ పరిధిలో 69.81 ఓటింగ్ నమోదైంది.పెద్దపల్లిలో 63.86 శాతం, కరీంనగర్‌లో 67.67 ఓటింగ్ శాతం, నిజామాబాద్‌లో 67.96 శాతం, జహీరాబాద్‌లో 71.91 శాతం, మెదక్‌లో 71.33 శాతం ఓటింగ్ నమోదు అయింది. పలు నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య త్రిముఖ పోటీ ఉన్నట్లు అంచనా వేశారు. మల్కాజిగిరిలో 46.27 శాతం, సికింద్రాబాద్‌లో 42.48 శాతం, హైదరాబాద్‌లో 39.17 శాతం, చేవెళ్లలో 53.15 శాతం, మహబూబ్ నగర్‌లో 68.40 శాతం పోలింగ్ నమోదయింది. నాగర్ కర్నూల్‌లో 66.53, నల్గొండ, భువనగిరిలో 70 శాతం, వరంగల్ లో 64.08 శాతం, మహబూబాబాద్‌లో 68.60, ఖమ్మంలో 70.76 శాతం పోలింగ్ నమోదు అయింది.

# విజయవాడ, హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్..



అమరావతి : ఏపీలో ఓటు వేయడానికి వెళ్లిన వారు తిరిగి హైదరాబాద్ కు వస్తున్నారు. దీంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. సోమవారం సాయంత్రం నుంచి ట్రాఫిక్ కనిపిస్తోంది.విజయవాడ-హైదరాబాద్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. టోల్ గేట్ల వద్ద పెద్ద ఎత్తున వాహనాలు బారులు తీరడంతో రోడ్లపై భారీగా ట్రాఫిక్ కనిపించింది. ఆంధ్రా ఓటర్లతో పాటు లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు తెలంగాణలోని స్వగ్రామాలకు వెళ్లిన పలువురు ఓటర్లు కూడా హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నారు.సోమవారం సాయంత్రం విజయవాడ-హైదరాబాద్ హైవేతోపాటు ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే హైవేలపై భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. హైదరాబాద్ లో సాధారణంగా రద్దీగా ఉండే హైదరాబాద్ రోడ్లు ఆది, సోమవారాల్లో దాదాపు నిర్మానుష్యంగా మారాయి. పండగను జరుపుకోవడానికి లక్షలాది మంది తమ స్వగ్రామాలకు వెళ్లే సంక్రాంతి సమయంలో మాత్రమే ఇటువంటి దృశ్యాలు సాధారణంగా కనిపిస్తాయి. హైదరాబాద్‌లో దాదాపు 12 లక్షల మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓటర్లు నివసిస్తున్నారు. తెలంగాణలోని మొత్తం 17 లోక్‌సభ స్థానాలు, 175 స్థానాలున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, రాష్ట్రంలోని 25 లోక్‌సభ స్థానాలకు సోమవారం లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. తెలంగాణలో 64.93 శాతం ఓటింగ్ నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 78.25 శాతం ఓటింగ్ నమోదైంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 78.36 శాతం పోలింగ్ నమోదైంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ ముగియడంతో, హైదరాబాద్‌లో స్థిరపడిన రెండు రాష్ట్రాల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని తిరిగి రావడంతో విజయవాడ-హైదరాబాద్ హైవేతో సహా హైవేలపై ట్రాఫిక్ జామ్ అయింది.ఓటర్లందరు తిరిగి హైదరాబాద్ రావడంతో పట్నంలో ట్రాఫిక్ పెరిగింది. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాగా ఎన్నికల ఫలితాలు జూన్ 4 విడుదల కానున్నాయి.

# ఇండియా, ఇరాన్ మధ్య ఒప్పందం.. సీరియస్ అయిన యూఎస్..!




అమరావతి : ఇరాన్‌లోని చబహార్ పోర్ట్ నిర్వహణకు భారతదేశం 10 సంవత్సరాల ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పంద జరిగిన కొద్ది గంటలకే ఇరాన్ తో వ్యాపార లావాదేవీలు జరిపే దేశంపై ఆంక్షలు తప్పవని అమెరికా హెచ్చరించింది.అమెరికా భారత్ ను ఉద్దేశించి ఈ హెచ్చరికలు జారీ చేసినట్లు తెలుస్తోంది.అమెరికా విదేశాంగ శాఖ ప్రిన్సిపల్ డిప్యూటీ స్పోక్స్‌పర్సన్ వేదాంత్ పటేల్ మాత్రం భారత ప్రభుత్వం విదేశాంగ విధాన లక్ష్యాలపై మాట్లాడేందుకు అమెరికా అనుమతినిస్తుందని చెప్పారు."చబహార్ పోర్ట్‌కు సంబంధించి ఇరాన్, భారత్ ఒక ఒప్పందంపై సంతకం చేశాయి. చాబహార్ పోర్ట్, దాని సొంత ద్వైపాక్షిక సంబంధాల గురించి, విదేశాంగ విధాన లక్ష్యాల గురించి మాట్లాడటానికి నేను భారత ప్రభుత్వాన్ని అనుమతిస్తాను " అని వేదాంత్ పటేల్ సోమవారం (స్థానిక కాలమానం ప్రకారం) విలేకరుల సమావేశంలో చెప్పారు. ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలు అలాగే ఉన్నాయని, వాటిని అమలు చేస్తూనే ఉంటాం అని ఆయన అన్నారు."ఏదైనా సంస్థ, ఎవరైనా ఇరాన్‌తో వ్యాపార ఒప్పందాలను పరిశీలిస్తే ఆంక్షలు తప్పవు" అని పటేల్ చెప్పారు. భారత్, యునైటెడ్ స్టేట్స్ మధ్య లోతైన సంబంధాలు ఉన్నాయి. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌కు ప్రత్యర్థిగా, పాకిస్తాన్ గ్వాదర్ పోర్ట్‌కు ప్రత్యామ్నాయంగా ప్రాంతీయ కనెక్టివిటీలో గేమ్‌ఛేంజర్‌గా కనిపించే వాటిని ఖరారు చేస్తూ, చాబహార్ పోర్ట్ నిర్వహణ కోసం భారత్, ఇరాన్ లు సోమవారం 10 సంవత్సరాల ఒప్పందంపై సంతకం చేశాయి.దశాబ్ద కాలపు లీజు ఒప్పందం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచే అవకాశం ఉంది. ఈ నౌకాశ్రయం ఆఫ్ఘనిస్తాన్, మధ్య ఆసియా, విస్తృత యురేషియా ప్రాంతానికి భారతదేశానికి కీలకమైన అనుసంధానంగా పనిచేస్తుంది. ఇరాన్ ద్వారా భారత్‌ను రష్యాకు అనుసంధానం చేస్తూ చబహార్‌ను ఇంటర్నేషనల్ నార్త్ సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్ (ఐఎన్ఎస్‌టిసి)తో అనుసంధానం చేయాలని యోచిస్తోంది. ఈ చొరవతో భారత్... పాకిస్తాన్‌ను తప్పించుకొని ఆఫ్ఘనిస్తాన్‌కు చేరుకోవడానికి సింపుల్ గా ఉంటుంది.ఇండియన్ పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ , ఇరాన్ పోర్ట్ %డ% మారిటైమ్ ఆర్గనైజేషన్ ( మధ్య చాబహార్ పోర్ట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో షాహిద్-బెహెస్తీ పోర్ట్‌ను నిర్వహించడానికి ఒప్పందం కుదిరింది. ఒప్పందం ప్రకారం IPGL ఒప్పందం వ్యవధి కోసం పోర్ట్‌ను సన్నద్ధం చేస్తుంది. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈ ఒప్పందాన్ని ప్రశంసించారు. ఈ విషయంలో అమెరికాకు ఎటువంటి ఆందోళన లేదని అన్నారు. చబహార్‌తో అమెరికాకు ఎలాంటి సమస్యలు లేవు అని ముంబైలో అన్నారు.

# వర్మ త్యాగం.. పవన్‌ను గట్టెక్కిస్తుందా..?



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికల సంగ్రామం ముగిసింది. ఏపీలో 25 లోక్‌సభ స్థానాలతోపాటు 175 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి.ఓటర్లు వెల్లువలా పోలింగ్ బూత్‌లకు తరలి వచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నారు. పెరిగిన పోలింగ్ ఎవరికి లాభిస్తుందని అన్నది ఇటూ అధికార వైసీపీని, టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిని టెన్షన్ పెడుతుంది. అయితే ఎవరి అంచనాలు వారు వేసుకుంటున్నారు. అయితే, అన్నీ ఒక ఎత్తు అయితే.. పిఠాపురం ఎన్నిక ఒక ఎత్తు అన్నట్లుగా జరిగింది. ఇక్కడి నుంచి కూటమి అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ పోటీ చేయడంతో ప్రాధాన్యం సంతరించుకుంది.

**వర్మ త్యాగం..:** దశాబ్దకాలంగా ఎలాంటి రాజకీయం బలం లేకుండా, చట్ట సభల్లో పదవులకు ఆశపడకుండా, ఓటమి ఎదురైనా అధైర్య పడకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు సాగారు జనసేనాని పవన్ కళ్యాణ్. వైసీపీ ముక్త ఆంధ్రప్రదేశ్ కోసం కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి తరఫున పిఠాపురం నుంచి బరిలో దిగారు. పవన్ కోసం 20219 ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన టీడీపీ బలమైన నేత వర్మ జనసేనాని కోసం సీటు త్యాగం చేశారు. 2024 ఎన్నికల్లో పోటీకి గ్రౌండ్ వర్క్ చేసుకున్నప్పటికీ చంద్రబాబు నిర్ణయంతో పోటీ నుంచి తప్పుకుని పవన్‌కు మద్దతు తెలిపారు.

**ఓటు బదిలీ అయిందా..:** పిఠాపురంలో కూటమి కోసం వర్మ త్యాగం చేసినా.. టీడీపీ ఓటు బదిలీ అయిందా అన్న ప్రశ్న తలెత్తుతోంది. ప్రజలు పవన్‌ను ఆశీర్వదించారని వర్మతోపాటు కూటమి నేతలు చెబుతున్నారు. అయితే లాస్ట్ పంచ్ మనది అయితే అ కిక్కే వేరప్ప అని పవన్ చెప్పినట్లుగానే సీఎం జగన్ ప్రచారంలో భాగంగా ఎన్నికలకు రెండు రోజుల ముందు చివరి సభ పిఠాపురంలోనే నిర్వహించారు. వంగా గీతను గెలిపిస్తే డిప్యూటీ సీఎంను చేస్తానని ప్రకటించారు. దీంతో ఇప్పుడు అందరి దృష్టి పిఠాపురంపై పడింది.

**వర్మ మాట నిలబెట్టుకున్నారని..:** మరోవైపు టీడీపీ ఓట్లు జనసేనకు బదిలీ అయ్యాయని వర్మ చెబుతున్నారు. 90 శాతం ఓట్లు జనసేనకు పడ్డాయంటున్నారు. వంగా గీతను పిఠాపురం ప్రజలు తిరస్కరించారని చెబుతన్నారు. ఆమెను పోలింగ్ కేంద్రాల్లోకి కూడా అనుమతించలేదని పేర్కొంటున్నారు. వైసీపీ తరఫున పిఠాపురంలో పోలింగ్ ఏజెంట్లు కూడా లేరని పేర్కొన్నారు. వంగా గీత ఓటమి ఖరారయిందని వెల్లడించారు. బాబుకి ఇచ్చిన మాటకు కట్టుబడి, పవన్ తనపై పెట్టిన బాధ్యతకు తలవంచి జనసేన గెలుపు కోసం వర్మ శ్రమించారని టీడీపీ నేతలు చెబుతున్నారు. మరి పిఠాపురం ఫలితం ఎలా ఉంటుందో తెలియాలంటే జూన్ 4 వరు వేచి ఉండాలి.

# కేజ్రీవాల్‌ను సీఎంగా తొలగించే నిర్ణయం ఎల్‌జీదే : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ :లిక్కర్ స్కామ్ వ్యవహారంలో మనీలాండరింగ్ కేసులో అరెస్టైన కారణంగా ఢిల్లీ ముఖ్యమంత్రి పదవి నుంచి అరవింద్ కేజ్రీవాల్‌ను తొలగించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు సోమవారం కొట్టివేసింది. ఈ విషయంలో చర్యలు తీసుకోవాల్సింది ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అని పేర్కొంది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. అరెస్టు చేసిన తర్వాత కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని కోరడం న్యాయబద్ధమైన విషయమని, కానీ దానికి చట్టపరమైన హక్కు లేదని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. దీనికి సంబంధించిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు ఏప్రిల్ 10వ తేదీన కొట్టివేసింది. అనంతరం పిటిషనర్ కాంత్ భాటి సుప్రీం కోర్టులో సవాల్ చేశారు.

# దర్యాప్తునకు పనికొచ్చే సమాచారం అందించని కెనడా



ముంబయి: ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ (45) హత్య కేసు దర్యాప్తునకు తోడ్పడే నిర్దిష్ట సమాచారమేదీ కెనడా నుంచి భారత దర్యాప్తు సంస్థలకు అందలేదని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ సోమవారం తెలిపారు.నిజ్జర్ హత్య కేసులో కెనడా పోలీసులు నాలుగో అరెస్టు చేసినా దర్యాప్తునకు తోడ్పడే సమాచారాన్ని భారత ప్రభుత్వానికి కానీ, కెనడాలోని భారత రాయబార కార్యాలయానికి కానీ అందజేయలేదని వివరించారు. విదేశీయుల అరెస్టులు జరిగినప్పుడు సంబంధిత దేశానికి ఇలాంటి సమాచారం అందించడం దౌత్య సంప్రదాయమని తెలిపారు. నిజ్జర్ కేసులో ముగ్గురు భారతీయులను అరెస్టు చేసిన కొన్ని రోజుల తరవాత కెనడా పోలీసులు 22 ఏళ్ల అమన్‌దీప్ సింగ్‌ను నిర్బంధంలోకి తీసుకున్న సంగతి తెలిసిందే.

**సరిహద్దు వివాదం నెహ్రూ పుణ్యమే**

చైనా 1958- 1962 సంవత్సరాల మధ్య భారత్ నుంచి కబ్జా చేసిన ప్రాంతాల్లో వంతెన, రోడ్డు, గ్రామాల నిర్మాణం సాగిస్తోందని, జవహర్‌లాల్ నెహ్రూ చేసిన తప్పిదాలే దీనికి కారణమని తెలిసికూడా వాటికి ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీని కాంగ్రెస్ నిందిస్తోందని జైశంకర్ తప్పుపట్టారు. చైనా ఆగడాలను సమర్థంగా తిప్పికొట్టిన భారతీయ జవాన్లను రాహుల్ గాంధీ తక్కువ చేసి మాట్లాడడం బాధాకరమని అన్నారు. ఫ్రాన్స్ సహకారంతో జైతాపూర్ అణు విద్యుత్కేంద్రాన్ని నిర్మిస్తున్న భారతదేశం ఇకపై రష్యా సహకారంతో మరిన్ని అణు విద్యుత్తు కేంద్రాలను నెలకొల్పాలని లక్షిస్తోందని జైశంకర్ చెప్పారు. రష్యా సహకారంతో కూడంకుళం అణు విద్యుత్కేంద్ర నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, రష్యన్ రియాక్టర్ల స్థాపనకు అదనపు స్థలాలను అన్వేషిస్తున్నామని వివరించారు.

# దేశంలోకి విదేశీ సరుకుల వరద



న్యూఢిల్లీ : స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు భారత ఆర్థిక వ్యవస్థకు ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నాయి. ఎగుమతుల్లో వృద్ధి తక్కువగా ఉండగా.. మరోవైపు ఇబ్బడిమబ్బడిగా దిగుమతులు పెరిగాయి.గడిచిన ఐదేళ్లలో ఎగుమతుల వృద్ధి కంటే దిగుమతులు రెట్టింపు అయ్యాయి. గడిచిన 2019-24 ఆర్థిక సంవత్సరాల్లో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) భాగస్వామ్య దేశాల నుండి భారత్‌కు వస్తు దిగుమతులు 38 శాతం పెరిగాయి. భారత్‌తో ఎఫ్‌టిఎ కలిగిన యుఎఇ, సౌత్ కొరియా, ఆస్ట్రేలియా, జపాన్ తదితర దేశాల నుంచి 2023-24లో 187.92 బిలియన్ డాలర్ల దిగుమతులు జరిగాయని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) సంస్థ వెల్లడించింది. 2018-19 నాటికి ఈ దిగుమతులు 136.20 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. మరోవైపు ఎఫ్‌టిఎ భాగస్వామ్య దేశాలకు భారత ఎగుమతులు 2023-24లో 14.48 శాతం మాత్రమే పెరిగి 122.72 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. 2018-19లో 107.20 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. ఈ పరిణామాలతో మోడీ హయంలోని బిజెపి సర్కార్ పలు దేశాలతో చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టిఎ) ఆర్థిక వ్యవస్థకు చేటు చేస్తున్నాయని స్పష్టమవుతోంది.జిటిఆర్ఐ రిపోర్ట్ ప్రకారం.. 202324లో యుఎఇకి ఎగుమతులు 18.25 శాతం పెరిగి 35.63 బిలియన్లుగా నమోదయ్యాయి. ఇవి 201819లో 30.13 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. కాగా గడిచిన ఆర్థిక సంవత్సరంలో దిగుమతులు 201819లో 29.79 బిలియన్లుగా ఉండగా.. 202324లో 61.21 శాతం ఎగిసి 48.02 బిలియన్లకు చేరాయి. యుఎఇతో 2022లో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లోకి వచ్చింది.ఆస్ట్రేలియాతో 2022 డిసెంబర్‌లో ఒప్పందం కుదిరింది. ఆ దేశానికి 201819లో 3.52 బిలియన్ డాలర్ల ఎగుమతులు ఉండగా.. 202324లో 7.94 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. అదే సమయంలో దిగుమతులు 13.13 బిలియన్లుగా ఉండగా.. 23.06 శాతం పెరిగి 16.16 బిలియన్లగా నమోదయ్యాయి. ఆగ్నేయాసియా 10 దేశాల కూటమి ఆసియన్ బ్లాక్‌కు 201819లో 37.47 బిలియన్ల ఎగుమతులు జరగ్గా.. గత ఆర్థిక సంవత్సరంలో సుమారు 10 శాతం పెరిగి 41.21 బిలియన్లకు చేరుకున్నాయి. దిగుమతులు 34.3 శాతం పెరిగి 59.32 బిలియన్ డాలర్ల నుంచి 79.67 బిలియన్ డాలర్లకు చేరాయి.గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో దక్షిణ కొరియాకు భారత ఎగుమతులు 36.38 శాతం పెరిగి 4.71 బిలియన్ల నుండి 6.42 బిలియన్లకు చేరాయి. దిగుమతులు 26.12 శాతం పెరిగి 16.76 బిలియన్ల నుండి 21.14 బిలియన్లకు చేరుకున్నాయి. భారత్ష్ దక్షిణ కొరియా మధ్య 2011లో ఎఫ్‌టిఎ అమల్లోకి వచ్చింది. జపాన్‌కు ఎగుమతులు 6.06 శాతం స్వల్పంగా పెరిగాయి. 2018-19లో 4.86 బిలియన్లుగా ఉండగా.. 2023-24లో 5.16 బిలియన్లుగా నమోదయ్యాయి. దిగుమతులు 38.56 శాతం పెరిగి 12.77 బిలియన్ల నుండి 17.70 బిలియన్లకు చేరుకున్నాయి. భారతదేశం-జపాన్ ఎఫ్‌టిఎ 2011లో అమలు చేయబడింది. "ఈ గణంకాలు భారతదేశ ఎఫ్‌టిఎ గ్లోబల్ వాణిజ్య తీరుతెన్నులను ప్రదర్శిస్తుంది." అని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ డేటా పేర్కొంది.

**ఎగుమతుల్లో 17వ స్థానం..**

ప్రపంచ వాణిజ్యంలో స్థూల ఎగుమతుల్లో 1.8 శాతం వాటాతో భారత్ 17వ స్థానంలో ఉంది.

# జగన్ గెలుస్తాడన్న కేటీఆర్.. కేసీఆర్ కు జరిగిందే జరుగుతుందంటున్న టీడీపీ!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ పూర్తయింది. ఏపీలో ఈసారి ఓటరు చైతన్యం వెల్లివిరిసింది. ఐదేళ్లకొకసారి జరిగే ఓట్ల పండుగకు ఏపీ ఓటర్లు బాధ్యతాయుతంగా ఓట్లేసి ఘనంగా ఓట్ల సంబరాన్ని జరుపుకున్నారు.ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు.. ఇక ఏపీలో ఈసారి ఏ పార్టీ గెలవబోతోంది? ఎవరి పరిస్థితి ఎలా ఉంటుంది? ఏ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుంటుంది? వంటి అనేక ప్రశ్నలు ప్రజల మనసుల్లో మెదులుతున్నాయి .

**ఏపీలో గెలిచేది ఎవరు?**

ఈసారి ఏపీలో మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని ఒక వర్గం చెబుతుంటే అంత సీన్ లేదు ఈసారి కూటమిదే అధికారం అంటూ మరో వర్గం చెబుతున్న పరిస్థితి ఉంది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏపీలో కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏపీ ఎన్నికలలో ఈసారి జరిగిన అల్లర్లు, ఘర్షణలు, దాడుల వెనుక వైసీపీనేతల ఓటమి భయం ఉందని వారు చెబుతున్నారు.

**అందరిలో మేకపోతు గాంభీర్యం**

ఇదే సమయంలో వైసీపీ ఈసారి మళ్లీ విజయకేతనం ఎగురవేయబోతుందని వైయస్ జగన్ కూడా ధీమాతో ఉన్నారు. అన్ని పార్టీల నేతలు తమ విజయం పైన బయటకు ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ వారిలో కూడా ఆందోళన కొనసాగుతుంది. ప్రస్తుతం అందరూ మేకపోతు గాంభీర్యాన్నీ ప్రదర్శిస్తున్నారు.

**జగన్ మంచి ఫలితాలు సాధిస్తారు: కేటీఆర్**

ఇక ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈసారి ఏ పార్టీ గెలవబోతోంది అనే దానిపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఓటు వేసిన క్రమంలో ఆయన ఏపీ రాజకీయాలపై మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు సోదరుడిలాంటి వారని, ఈ ఎన్నికలలో ఆయన మంచి ఫలితాలు సాధిస్తారని నమ్మకం తనకు ఉందని వ్యాఖ్యలు చేశారు.

**కేటీఆర్ వ్యాఖ్యలను కొట్టి పారేస్తున్న టీడీపీ**

ఏపీలో వైఎస్ జగన్ విజయం సాధించాలన్న ఆకాంక్షను ఆయన తన మాటల ద్వారా వ్యక్తం చేశారు. గతంలో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయం సాధించేది వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని కేటీఆర్ అనేక సందర్భాలలో పేర్కొన్నారు. ఇక తాజాగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు వైసీపీ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంటే, టిడిపి శ్రేణులు మాత్రం కేటీఆర్ వ్యాఖ్యలను కొట్టి పారేస్తున్నారు .

**తెలంగాణలో బీఆర్ ఎస్ కు జరిగిందే ఏపీలో వైసీపీకి జరుగుతుంది**

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రంలో గెలుస్తామని కేటీఆర్ చెప్పుకున్నారని, కానీ తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టారని ఏపీలో కూడా వైసీపీకి అదే జరగబోతుంది అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. ముందు బీఆర్ఎస్ ఉంటుందో.. లేక ఈ లోక్ సభ ఎన్నికల్లో సోదిలో లేకుండా పోతుందో చూసుకోమని సెటైర్లు వేస్తున్నారు. తర్వాత ఏపీ రాజకీయాలపై జోస్యం చెప్పొచ్చు అంటున్నారు.

# బీజేపీ సీనియర్ నేత సుశీల్ కుమార్ మోడీ కన్నుమూత: ప్రధాని మోడీ దిగ్భ్రాంతి



పాట్నా: బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత సుశీల్ కుమార్ మోడీ (72) కన్నుమూశారు. ఢిల్లీ ఎయిమ్స్?లో చికిత్స పొందుతూ ఆయన సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు.గత ఏడు నెలలుగా క్యాన్సర్ వ్యాధితో ఆయన బాధపడుతున్నారు. సుశీల్ కుమార్ మోడీ మరణించిన విషయాన్ని బీహార్ బీజేపీ సోషల్ మీడియాలో వెల్లడించింది.సుశీల్ కుమార్ మోడీ మరణవార్తతో బీజేపీ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని పేర్కొంది. ఆయన మరణం బీజేపీ కుటుంబానికి తీరని లోటుగా ఆవేదన వ్యక్తం చేసింది. సుశీల్ కుమార్ మోడీ మరణంతో ఆ పార్టీ నేతలు తీవ్ర సంతాపం ప్రకటిస్తున్నారు. సుశీల్ కుమార్ మోడీ తన అనారోగ్య కారణాలతోనే ఈసారి ఎన్నికల ప్రచారానికి కూడా దూరంగా ఉన్నారు.బీహార్ రాజకీయాల్లో సుశీల్ కుమార్ మోడీ సీనియర్ నేత. 2005 నుంచి 2020 మధ్య సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వంలో రెండు సార్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు. 2020లో ఎల్జేపీ వ్యవస్థాపకుడు రామ్ విలాస్ పాశ్వాన్ మరణంతో ఆయన రాజ్యసభ స్థానం ఖాళీ అయ్యింది. దీంతో ఉపఎన్నికల్లో ఆ సీటుకు సుశీల్ కుమార్ మోడీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఏడాది ఏప్రిల్ 2న ఆయన పదవీ కాలం ముగిసింది.

**నా సహచరుడిని కోల్పోయా: ప్రధాని మోడీ దిగ్భ్రాంతి**

సుశీల్ కుమార్ మోడీ మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయనతో కలిసి వున్న ఫొటోను ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. పార్టీలో తన విలువైన సహచరుడు, దశాబ్దాలుగా తన మిత్రుడు సుశీల్ మోడీజీ అకాల మరణం పట్ల ప్రధాని మోడీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బీహార్‌లో బీజేపీ ఎదుగుదలకు, దాని విజయాలకు ఆయన ఎనలేని కృషి చేశారని ప్రశంసించారు.ఎమర్జెన్సీని తీవ్రంగా వ్యతిరేకిస్తూ విద్యార్థి రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఎంతో కష్టపడి, స్నేహశీలిగా ఉండే ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకున్నారు. రాజకీయాలకు సంబంధించిన విషయాలపై ఆయనకున్న అవగాహన చాలా లోతైనది. పరిపాలనాదక్షుడిగా కూడా ఎన్నో ప్రశంసనీయమైన పనులు చేశారు. జీఎస్టీని ఆమోదించడంలో ఆయన చురుకైన పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఈ శోక ఘడియలో ఆయన కుటుంబ సభ్యులకు, మద్దతుదారులకు నా సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి! అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

# ఏపీ ఎన్నికల్లో ఈసీ సక్సెస్ - భారీ పోలింగ్ వెనుక కారణాలివే ? అదొక్కటే మైనస్..!



అమరావతి : ఈసారి ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎదురైన సవాల్ ను ఈసీ విజయవంతంగా ఎదుర్కొంది. ముఖ్యంగా ఓటర్ల జాబితాల తయారీ నుంచి మొదలుపెడితే ఎన్నికల పోలింగ్ వరకూ ఎదురైన పలు సవాళ్లను పరిష్కరించడంలో ఈసీ చూపిన చొరవ ప్రభావం పోలింగ్ రోజు కనిపించింది.రాష్ట్రంలో దాదాపుగా గత ఎన్నికల పోలింగ్ తో సమానంగా లేదా అంతకంటే ఎక్కువగా పోలింగ్ నమోదవుతుందన్న అంచనాల వెనుక ఈసీ ఎలా సక్సెస్ అయిందో ఇప్పుడు చూద్దాం..

**ఈసీ చర్యలు ఫలప్రదం :** ఏ రాష్ట్రంలో అయినా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలంటే ముందుగా ఈసీ అనేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఓటర్ల జాబితాలను నిష్పక్షపాతంగా తయారు చేయడం దగ్గరి నుంచీ పోలింగ్ రోజు ఓటర్లతో సాఫీగా ఓటు వేయించే వరకూ చాలా చర్యలు ఉంటాయి. ఇందులో ఈసీ ఎంత పకడ్బందీగా వ్యవహరించిందనే దాన్ని బట్టి పోలింగ్ శాతాలు కూడా ఆధారపడి ఉంటాయి. ఓటర్లలో ఈసీ నింపే చైతన్యం అన్నింటికంటే మించి వారిని పోలింగ్ కేంద్రాలకు రప్పిస్తుంది. ఇందులో ఈసీ ఈసారి విజయవంతమైంది.

**ఓట్ల గల్లంతుల్లేవ్.. :** నిన్న జరిగిన పోలింగ్ లో ఎక్కడా ఓట్ల గల్లంతు ఆరోపణలు వినిపించలేదు. ఏ ఒక్క పోలింగ్ బూత్ లో రిగ్గింగ్ జరిగిందన్న ఫిర్యాదులూ లేవు. అక్కడక్కడా ఈవీఎంల సమస్యలు ఎదురైనా వాటిని అతి తక్కువ సమయంలో పరిష్కరించడం ద్వారా తిరిగి ఓటింగ్ జరిగేలా చూడటంలో ఈసీ సక్సెస్ అయింది. అంతిమంగా ఓటర్లను నిర్భయంగా పోలింగ్ బూత్ కు వచ్చి ఓటేసేలా చూడటంలో ఈసీ విజయవంతం అయినట్లు అర్థమవుతోంది.

**హింస అరికట్టడంలో విఫలం :** అదే సమయంలో ఎన్నికల సందర్భంగా పదుల సంఖ్యలో నియోజకవర్గాల్లో చెలరేగిన హింసను అరికట్టడంలో ఈసీ విఫలమైంది. గతంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగిన పెనమలూరు, గన్నవరం వంటి నియోజకవర్గాల్లో ఈసారి హింస చెలరేగడం ఈసీ చర్యల్ని ప్రశ్నార్థకంగా మార్చింది. అయితే తక్కువ సమయంలోనే వాటిని అదుపులోకి తీసుకురావడంతో పాటు కఠిన చర్యలకు ఆదేశాలు ఇచ్చింది. అలాగే ఎన్నికలకు ముందే ఉన్నతాధికారుల ఆకస్మిక బదిలీలతో ఈసీ కాస్త చెడ్డపేరు తెచ్చుకుంది.

**రీపోలింగ్ అవసరం లేకుండా :** అలాగే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా రీపోలింగ్ అనే మాట వినిపించేది. కానీ ఈసారి అసెంబ్లీ, పార్లమెంట్ కు ఎన్నికలు జరిగినా రీపోలింగ్ అవసరం ఉన్నట్లు కనిపించడం లేదని సీఈవో ముకేష్ కుమార్ మీనా నిన్న ప్రకటించారు. ముఖ్యంగా పలు చోట్ల హింస చోటు చేసుకున్నా రీపోలింగ్ కావాలంటూ ఏ రాజకీయ పార్టీ కూడా కోరలేదని సీఈవో చేసిన ప్రకటన ఎన్నికలు ఎలా జరిగాయో చెప్పకనే చెబుతోంది.

**80 శాతం దాటనున్న పోలింగ్ :** అయితే పోలింగ్ రోజు కొన్ని చోట్ల చెదురుమదురు ఘటనలు మినహాయిస్తే అంతిమంగా భారీ పోలింగ్ శాతాలు నమోదు కావడం వెనుక ఈసీ కృషిని విస్మరించే పరిస్థితి లేదు. ప్రజాస్వామ్యం అంటేనే భారీగా ఎన్నికల్లో ఓటర్లు పోలింగ్ బూత్ లకు వచ్చి ఓటేయడం.

# రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిదే అధికారం



కాకినాడ,,మే 14 (రాయల్ జర్నలిజం): రాష్ట్రంలో అరాచక పాలనకు ముగింపు పలికి టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి అధికారం అప్పగిస్తున్నారని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో పార్లమెంటుతో పాటు అన్ని అసెంబ్లీ స్థానాలను కూటమి కైవసం చేసుకుంటుందని రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున యువ ఓటర్లు పాల్గొని కూటమికి ఓట్లు వేసి తమ మద్దతుపలికినట్లు చెప్పారు. మంగళవారం స్థానిక రమణయ్యపేటలో ఉన్న దాసు కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాలలో కూటమికి ఓటర్లు పట్టం కట్టనున్నారని అందువల్ల వారంతా ఉదయం ఆరు గంటలకే పోలింగ్ కేంద్రాల వద్దకు బారులు తీరడం నిదర్శనమన్నారు. రాష్ట్రంలో కూటమి 130 అసెంబ్లీ, 23 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంటుందని చెప్పారు. కాకినాడ సిటీ, కాకినాడ రూరల్లో అరాచక పాలన జరుగుందని దీనికి ముగింపు పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఎన్నికల కమిషన్, పోలీస్ శాఖ ఎన్నో ప్రయత్నాలు చేసి అరికట్టారన్నారు వైసీపీకి తొత్తులుగా వ్యవహరించే పోలీసులను ఎన్నికల కమిషన్ ముందుగానే బదిలీ చేయడం వల్ల ప్రశాంతంగా పోలింగ్ జరిగిందన్నారు. తమ టీడీపీ అధినేత చంద్రబాబు మళ్లీ తాను సీఎంగానే అసెంబ్లీకి వెళ్తానని చెప్పిన వ్యాఖ్యలను ఓటర్లు గుర్తుపెట్టుకుని ఆయన సవాల్ స్వీకరించి అసెంబ్లీలోకి పంపేందుకు అధిక శాతం ఓటింగ్ నమోదుకు సహకరించారన్నారు. తాము రాష్ట్రవ్యాప్తంగా సుమారు 45 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో పర్యటన చేసి కూటమి గెలుపునకు ప్రచారం చేశామన్నారు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటామంటూ ఓటర్లు ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్దకు రావడం పట్ల వారికి ధన్యవాదాలు తెలిపారు. దొంగల ముఠా, గంజాయి, భూకబ్జాల నాయకుల పాలన నుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమని దాసు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు బాజిబోయిన వెంకటేష్ నాయుడు, జిల్ల రంగనాయకులు, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, తుమ్మలపల్లి వాసు, బావిశెట్టి ప్రసాద్, సిద్దు నూకరాజు, నవర చిట్టిబాబు పాల్గొన్నారు.

# సహకరించిన అందరికీ కృతజ్ఞతలు...



సీతానగరం ,మే 14 (రాయల్ జర్నలిజం ):అభివృద్ధి,సంక్షేమానికి పునరంకితమవుతా. ప్రకటనలో వెల్లడించిన ఎమ్మెల్యే రాజా. రాష్ట్రంలో మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ఖాయమని జగన్మోహన్ రెడ్డి సీ. ఎంగా మరోసారి ప్రమాణ స్వీకారం చేస్తారని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే రాజా ఎన్నికలలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియ జేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాజానగరం నియోజక వర్గ ప్రజలు కులమతాలకు,అతీతంగా మంచి మెజార్టీతో 2019ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు శక్తివంచన లేకుండా నియోజక వర్గ అభివృద్ధి కృషి చేసానన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందించడం జరిగిందని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి నేను చేసిన ప్రయత్నానికి ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి అండదండలు అందించారని, అభివృద్ధి,సంక్షేమంలో అధికారులు, వైసిపి శ్రేణులు ఎంతో సహకారం అందించడం జరిగిందన్నారు. ప్రజల సహకారంతో మరోసారి రాజానగరం నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందని అందుకు అనుగుణం గానే నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారని,నిన్న జరిగిన పోలింగ్ లో కూడా అత్యధికంగా ప్రజలు పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకోవడం పై వైసిపి విజయాన్నీ స్పష్టం చేస్తోందన్నారు. ప్రజల స్పందన చూస్తుంటే ఖచ్చితం గా మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇందుకు సహకరించిన ఓటర్లకు, రేయింబవళ్లు తనతో నడిచి న వైసిపి నాయకులు,కార్యకర్తలకు సదా రుణపడి ఉంటానని తెలియ జేసుకుంటూ అందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు వచ్చేది వైసిపి ప్రభుత్వ మేనని స్పష్టంగా తెలుస్తోందని రాజానగరం నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి,ఆదర్శ నియోజ కవర్గంగా తీర్చిదిద్దానికి పున రంక

# వైసిపి పాలనను తరిమి కొట్టడానికి జనం జాతరలా తరలి వచ్చారు

## చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన చింతమనేని ప్రభాకర్



ఏలూరు,,మే 14 (రాయల్ జర్నలిజం) వైసిపి పాలనను తరిమి కొట్టడానికి జనం జాతరలా తరలి వచ్చారని దెందులూరు ఎన్డీయే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల పోలింగ్ సందర్భంగా వైసిపి అల్లరి మూకల దాడిలో గాయపడి ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలు గ్రామాలకు చెందిన బాధితులను చింతమనేని ప్రభాకర్ పరామర్శించారు. అధైర్య పడవద్దని , అన్ని విధాల అండగా ఉంటామని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. మంగళవారం ఉదయం ఏలూరు సర్వజన ఆసుపత్రి వద్ద మీడియాతో చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాం తంగా జరపటానికి ఎన్నికల కమిషన్ కూడా ఎంతో కష్టపడాల్సి వచ్చిందని, టిడిపి జనసేన బిజెపి నాయకులు ఎంతో తెగించి పోరాడారు. ఆ నాయకులు కార్యకర్తలు అందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నా నన్నారు. ఓటమి భయంతో, బూత్ లు అక్రమించుకోవాలి అని వైసిపి అల్లరి మూకలు చేసిన ఈ దాడులకు సంబంధించి ఎవరైతే బాధితులు ఉన్నారో, వాళ్ళందరికీ ఈరోజు వైద్య విషయంలో కానీ కుటుంబాలకు ధైర్యం కల్పించే విషయంలో కానీ అన్ని విధాల పూర్తి అండగా ఉంటామని చింతమనేని ప్రభాకర్ తెలియజేసారు. రేపు రాబోయే ఫలితాల్లో వన్ సైడ్ గా ఫలితాలు రాబోతున్నాయని, ప్రపంచ దేశాల్లో ఉన్న తెలుగు వారంతా జగన్ ని తరిమికొట్టాలని తరలివచ్చి ఓటు వేసి వెళ్లారు అలాంటి వాళ్ళందరినీ కూడా వాళ్ల రుణం తీర్చుకోలేనిదన్నారు. ఒక జాతర మాదిరిగా ఇతర రాష్ట్రాల నుంచి దేశాల నుంచి తరలివచ్చి దెందులూరులో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. రాష్ట్ర ఎన్నికల్లో ఇది ఒక చరిత్రగా నిలుస్తుందని విమర్శించారు. చంద్రబాబుహా పవన్ కళ్యాణ్, లోకేష్ సహా కూటమి లోకి ప్రతి పార్టీలో కార్యకర్త నుంచి అగ్ర నాయకత్వం వరకు ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి నిదర్శనం ఈ ఎన్నికలు. ఆ కృషికి ఫలితం రేపు నాలుగవ తేదీన రాష్ట్రం మొత్తం చూడబోతుందన్నారు. ఎన్నికల్లో దాడి చేసి, ఓటర్లను భయపెట్టి, బూతులు ఆక్రమించాలనిహా దుర్మార్గ ఆలోచన చేసిన వాళ్ళకి తగిన గుణపాఠం ప్రజలు ఇప్పుడు ఓటు ద్వారా చెప్పారు. రేపు వాళ్ళు చేసిన తప్పులు వాళ్లకే చట్ట ప్రకారం చుట్టుకోబోతు న్నాయని అందరికీ తెలియజేస్తున్నానని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లాలో 82.60 శాతం పోలింగ్

- సోమవారం పొద్దుపోయే వరకు కొనసాగిన పోలింగ్ : స్ట్రాంగ్ రూములలో ఏడు నియోజకవర్గాల ఈవీఎంలు నిక్షిప్తం..
- పోలింగు ప్రక్రియ ప్రారంభం నుండి ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచే వరకు నిరంతరాయంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ...

భీమవరం,మే 14 (రాయల్ జర్నలిజం): సాధారణ పరిశీలకులు ఎం.దీప, యల్. నిర్మల్ రాజ్ క్షేత్రస్థాయిలో పోలింగ్ ను పరిశీలించడంతోపాటు, ఈవీయంలు స్ట్రాంగ్ రూమ్ లో ఉంచి సీల్ చేసే వరకు పూర్తి పర్యవేక్షణ చేశారు. సోమవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6.00 గంటలతో ముగియాల్సి ఉంది. కాని సాయంత్రం 6.00 గంటలకు క్యూలైన్లో ఉన్న ప్రతి ఒక్కరికి ఓటును వినియోగించుకోవడానికి అవకాశం కల్పించడంతో కొన్ని పోలింగ్ కేంద్రాలలో సుమారు రాత్రి 11.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగింది. జిల్లా మొత్తం 14,72, 928 మంది ఓటర్లకు గాను 12,16,667 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో జిల్లాలో 82.60 శాతం పోలింగ్ నమోదయింది. నియోజకవర్గాల వారీగా ఆచంట 82.80 శాతం, పాలకొల్లు 82.28 శాతం, నరసాపురం 84.38 శాతం, భీమవరం 79.35 శాతం, ఉండి 86.20 శాతం, తణుకు 82.16 శాతం, తాడేపల్లిగూడెం 81.60 శాతం పోలింగ్ నమోదయింది. జిల్లాలో అత్యధికంగా ఉండి నియోజకవర్గంలో 86.20 శాతం నమోదు కాగా, కొంచెం స్వల్పంగా భీమవరం నియోజకవర్గంలో 79.35 శాతం ఓటింగ్ నమోదయింది. పోలింగ్ ప్రక్రియ సోమవారం ఉదయం ఐదు గంటలకు ప్రారంభమైన దగ్గర నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ నుండి నిరంతరాయంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులకు అక్కడినుండే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సుమారు రాత్రి 11:30 గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగియడంతో హుటాహుటిన బయలుదేరి విష్ణు కాలేజ్ కి చేరుకొని పోలింగ్ ముగించుకొని రిసెప్షన్ సెంటర్లకు చేరుకుంటున్న వాహనాలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ, సిబ్బంది భోజనాల విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది. పోలింగ్ స్టేషన్ విధుల్లో పాల్గొన్న సిబ్బందిని భోజనం చేశారా, బాగా పని చేశారు అని ప్రతి ఒక్కరిని పలకరించడం జరిగింది. విష్ణు కాలేజీలో తణుకు, పాలకొల్లు, ఆచంట,నరసాపురం నియోజక వర్గాలకు సంబంధించిన రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేయగా, ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో భీమవరం,ఉండి, తాడేపల్లిగూడెం నియోజకవర్గాలకు సంబంధించిన రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి జూన్ 4న అక్కడే కౌంటింగ్ కూడా జరగనున్నది. తెల్లవార్లు



రెండు కాలేజీల్లోని రిసెప్షన్ సెంటర్లను, స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేస్తూ రిటర్నింగ్ అధికారులను సిబ్బందిని ప్రోత్సహించడం జరిగింది. సోమవారం ఉదయం 5.00 గంటల నుండి మంగళవారం సుమారు ఉదయం 11.00 గంటల వరకు ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచి సీల్ వేసే వరకు స్వయంగా జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ పర్యవేక్షించడం జరిగింది. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి సంఘటనలు జరగకుండా, బాగా పనిచేసి సజావుగా పోలింగ్ నిర్వహించిన జిల్లా జాయింటు కలెక్టరు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగు అధికారిహోసి. వి. ప్రవీణ్ ఆదిత్య, ఏపీ టూరిజం జె.డి మరియు ఆచంట నియోజకవర్గం రిటర్నింగు అధికారి వి. స్వామి నాయుడు, కెఆర్ సి డిప్యూటీ కలెక్టరు మరియు పాలకొల్లు రిటర్నింగ్ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి, నరసాపురం ఆర్డీవో మరియు రిటర్నింగ్ అధికారి యం. అచ్యుత అంబరీష్, భీమవరం ఆర్డీవో మరియు రిటర్నింగ్ అధికారి కె. శ్రీనివాసులు రాజు, తణుకు మున్సిపల్ కమిషనర్ మరియు రిటర్నింగ్ అధికారి బి. వెంకట రమణ, తాడేపల్లిగూడెం ఆర్డీవో మరియు రిటర్నింగ్ అధికారి కె. చెన్నయ్య లను జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా రెవెన్యూ అధికారి జె. ఉదయ భాస్కరరావు క్షేత్రస్థాయిలో అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, పోలింగ్ ప్రక్రియలో లోటుపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించిన డిఆర్ఓ ను, ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ ఎం. సన్యాసిరావులను ప్రత్యేకంగా అభినందించారు. పోలింగ్ విధుల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి బాగా కష్టపడి చేసి విజయవంతం చేసినందుకు వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



భీమవరం,మే 14 (రాయల్ జర్నలిజం):గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజలతోనే ఉంటానని విభజన హామీల అమలుకు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భీమవరం అసెంబ్లీ కాంగ్రెస్ అబ్యర్థి అంకెం సీతారామ్ అన్నారు. మంగళవారం ఆయన కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఓటింగ్ సరళి శుభసూచకమని, పెద్ద ఎత్తున యువత ఓటింగ్ లో పాల్గొనడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించిందన్నారు. ప్రత్యేక హెూదాతోనే రాష్ట్రాభివృద్ధి ముడిపడి ఉందని, పోలవరం, కడప ఉక్కు, వెనుకబడిన జిల్లాలకు బుందేలుఖండ్ తరహా అభివృద్ధి, రాజధాని నిర్మాణం, విశాఖ రైల్వే జోన్ తదితరాలను సాధించడం, విశాఖ ఉక్కు ప్రైవేటికరణ అడ్డుకోవడం వీటిపై తమ కాంగ్రెస్ తరపున బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని అంకెం సీతారామ్ తెలిపారు. నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి ప్రజల భాగస్వామ్యంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి అహర్నిశలు కృషి చేసిన అధికార యంత్రాంగానికి, ఎన్నికల్లో పాల్గొన్న పార్టీల అభ్యర్థులకు, స్వతంత్ర అభ్యర్థులుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తనతో పాటు పనిచేసిన సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ప్రజా సంఘాలకు, తనకు సహకరించిన మీడియా మిత్రులకు అంకెం సీతారామ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు సోము నాగ కేశవ బాబు, బోనం రవికుమార్, చింతగుంట మహేష్, కొల్లి సత్య శ్రీనివాస్, ఎ.వి రామరాజు, గౌరీ నాయుడు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# నానాజీ విజయం ఇక తథ్యం....

కాకినాడ : నిన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మా గంగనాపల్లి గ్రామంలో జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ కి భారీ మెజార్టీ వస్తుందని, ఆ గ్రామ జనసైనికులు పాండ్రంకి రాజు గ్రామ కమిటీ అధ్యక్షుడు కుర్ర నాగబాబు, ఆధ్వర్యంలో సిరంగి శ్రీనివాస్ ,పాండ్రంకి రాజు ,ముమ్మిడి రాధాకృష్ణ, ముమ్మిడి రాంబాబు, తడాల అబ్బు భాస్కర్ తదితర జనసైనికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకినాడ రూరల్ లో ఎమ్మెల్యేగా నానాజీ విజయం ఇక తథ్యం అని, ఇరవై ఐదు వేల పైన మెజారిటీతో గెలుస్తారని,రూరల్ రూలర్ ఇక పంతం నానాజీ దే హవా అని, నియోజకవర్గం అంతా గాజు గ్లాస్ గుర్తు జోరుగా ప్రచారం చేసిన జన సైనికులకు ఓట్లు వర్షం కురిపించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అంతా కూటమిదే విజయమని రాష్ట్రమంతా వార్ వన్ సైడ్ ని జోష్యం చెప్పారు.


# మే 20న మంజునాథ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవం

## ఫౌండర్ అండ్ చైర్ పర్సన్ మంజుల గౌడ్



హైదరాబాద్ : మంజునాథ ఫౌండేషన్ ఫౌండర్ మంజుల గౌడ్ మాట్లాడుతూ మే 20 న హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రధాన వేదిక నందు సోమవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మదర్ తెరిసా స్ఫూర్తితో గ్లోబల్ ఐకాన్ అవార్డు 2024 ఫంక్షన్ కార్యక్రమాలు జరుగునని తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ సి పి రాధాకృష్ణన్ మరియు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని మంజుల గౌడ్ తెలిపారు .మరో ముఖ్యఅతిథిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరి కొంతమంది ప్రత్యేక ఆహ్వానితులు విచ్చేయుచున్నారని మజుల గౌడ్ తెలిపారు .ఆరోజు వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికి సన్మాన కార్యక్రమం అవార్డు ఫంక్షన్ ఉంటుందని తెలిపారు .

# నరసాపురంలో పోటెత్తిన ఓటర్లు ఆర్డీవో అచ్యుతంబారిష్



నరసాపురం,మే 14 (రాయల్ జర్నలిజం): నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నియోజకవర్గంలో పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులకు ఓట్లు వేయడానికి సోమవారం ఉదయం నుంచి ఓటర్లు అధిక సంఖ్యలో వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో పోలింగ్ కేంద్రాలు ఓటర్లతో బారులు తీరాయి. ఓటర్లకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పోలింగ్ స్టేషన్ వద్ద టెంట్లు, మంచినీరు, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాయంత్రం ఐదు గంటలు దాటిన తరువాత కూడా అధిక సంఖ్యలో ఓటర్లు బారులు తీరి ఉండటం విశేష అన్నారు. గతంలో కన్నా పోలింగ్ శాతం ఈసారి పెరుగనిందని రిటర్నింగ్ అధికారి, నరసాపురం ఆర్డీవో అచ్యుత అంబరీష్ పేర్కొన్నారు.

## గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకగా కలిసిన జై తెలంగాణ ( జై భారత్ )

## సమాచార హక్కు సంఘం జాతీయ మహిళా సలహాదారుల సభ్యురాలు మంజుల గౌడ్



హైదరాబాద్ : జై తెలంగాణ ( జై భారత్ ) సమాచార హక్కు సంఘం జాతీయ మహిళా సలహాదారుల సభ్యురాలు మంజుల గౌడ్ మాట్లాడుతూ తాను ఈరోజు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేను మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు . ఆమె చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించా అన్నారు . మంజునాథ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆమె వివరించారు . తాను ప్రజా సమస్యల పరిష్కారం కోసం ,మహిళా సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని అన్నారు

# PM Modi applauds Srinagar voter turnout, says "Article 370 enabled aspirations of people"

New Delhi [India] : Prime Minister Narendra Modi applauded the people of the Srinagar parliamentary constituency for the "encouraging turnout" of 38 per cent, which is more than double the 14.43 pc polling in the 2019 Lok Sabha elections.In the first general election in the valley after the abrogation of Article 370 in August 2019, polling took place in 2,135 polling stations on Monday across the Srinagar Lok Sabha constituency containing assembly segments of Srinagar, Ganderbal, Pulwama, Budgam and Shopian districts.In his post on X, PM Modi said, "Would especially like to applaud the people of Srinagar Parliamentary Constituency for the encouraging turnout, significantly better than before. The abrogation of Article 370 has enabled the potential and aspirations of the people to find full expression. Happening at the grassroots level, it is great for the people of J&K, in particular the youth."Srinagar voter turnout of 38 per cent in the 2024 Lok Sabha polls is the highest in several decades. There are 24 candidates in the fray as compared to 12 in the 2019 general election.The voter turnout in Srinagar was 14.43 per cent in 2019, 25.86 per cent in 2014, 25.55 per cent in 2009, 18.57 per cent in 2004, 11.93 per cent in 1999, 30.06 per cent in 1998, and 40.94 per cent in 1996.According to the Election Commission, voters from Srinagar, Budgam, Ganderbal, Pulwama, and Shopian showed up in record numbers to cast their votes in a show of faith and enthusiasm in the election process.Chadoora, Ganderbal, Kangan, Khansahib and Shopian Assembly segments recorded more than 45 per cent voter turnout."Polling personnel, including security personnel, worked tirelessly to ensure that an atmosphere of calm, peace and festivities welcomed voters at the polling stations," the ECI said."More than 8,000 polling staff were on duty to cater to the over 17.47 lakh strong electorate. Command-and-Control centres have been working round the clock in Srinagar as well as Jammu since March 16, the date of announcement of general elections to ensure free, fair and inducement-free elections," it added.The commission has enabled Kashmiri migrant voters residing at various relief camps in Delhi, Jammu and Udhampur to also have the option of voting in person at designated special polling stations or using postal ballot. 21 special polling stations were established at Jammu, one at Udhampur and four at Delhi.In 2019, polling for the Lok Sabha was held for six seats in Jammu and Kashmir. However, following the abrogation of Article 370, which resulted in the split of the erstwhile Jammu and Kashmir state into two Union Territories -- Jammu and Kashmir and Ladakh, there is no longer a separate Lok Sabha constituency for Ladakh.Voting for the Udhampur and Jammu seats was concluded on April 19 and 26 respectively while in Srinagar voting was done on May 13.Baramulla seat will vote on May 20 while the Anantnag-Rajouri seat on May 25.

## In SC Hearing On Patanjali Misleading Ads Case, A Rare Praise For Baba Ramdev



New Delhi: The Supreme Court on Tuesday reserved its order on a contempt petition filed against Baba Ramdev and Acharya Balkrishna in the Patanjali Misleading Ads case.The top court also exempted both the promoters of Patanjali Ayurved from personal appearances in the case until the judgement is pronounced.After the court reserved its order in the case, Baba Ramdev and Acharya Balkrishna were allowed to leave the courtroom after which the bench praised Ramdev Babu. "Baba Ramdev has a lot of Astha, use it in a positive way so that people will look up to you..major contribution made by Ramdev and his team in promoting yoga."The Supreme Court granted Patanjali more time to submit affidavits detailing the actions taken to recall advertisements for company products, for which licenses have been suspended, as well as for recalling medicines.The court was hearing a petition filed by the IMA, which accuses Patanjali Ayurved and its founders of conducting a smear campaign against the COVID-19 vaccination drive and modern medicine.The Supreme Court then moved on to hear a contempt case against the IMA President, Dr RV Asokan, regarding an interview where he allegedly criticised the Court for "pointing fingers" during a previous hearing of the case. Earlier the court stated, "You (IMA) say other side (Patanjali Ayurved) is misleading, running your medicine down - but what were you doing?! ... Let us make it clear, this court is not expecting any pats on the back. This court has also received its share of brickbats. We also have broad shoulders.

What Is The Case?

